

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com
అక్షర రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAMUDHRA
RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | బుధవారం | 15.07.2026 | సంపుటి : 3 | సంచిక: 163 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | WEDNESDAY | 15.07.2026 | VOLUME : 3 | ISSUE : 163 | PAGES: 8 | COST: 2/- |



విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575


# తెలంగాణ రహదారి ప్రాజెక్టులకు వేగం పెంచాలి: రేవంత్ రెడ్డి

- నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి కీలక భేటీ
- ఆర్ఆర్ఆర్, గ్రీన్‌ఫీల్డ్ రహదారులకు అనుమతుల కోరింపు
- హైదరాబాద్–అమరావతి, మంచిర్యాల మార్గాలపై ప్రతిపాదనలు
- ప్రతిపాదనలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి హామీ

**న్యూఢిల్లీ, జూలై 14**

"తెలంగాణలో కీలక రహదారి ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలి. ప్రాంతీయ వలయ రహదారితో పాటు గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కీలకం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని

మిగతా 2వ పేజీలో..

## ప్రపంచస్థాయి ప్రమాణాలతో విమానాశ్రయాలు

- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2






# తెలంగాణలో అధికారమే లక్ష్యం..
# సింగరేణి నుంచే ఆపరేషన్?

- అసెంబ్లీ ఎన్నికలపై బీజేపీ దృష్టి
- కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో పార్టీ విస్తరణకు వ్యూహం
- తాడిచర్ల బొగ్గు బ్లాక్ కేటాయింపును ప్రచారాస్త్రంగా మలిచే ప్రయత్నం
- సింగరేణి కార్మికుల్లో పట్టు సాధించడమే లక్ష్యంగా కార్యాచరణ • భరోసా యాత్రలతో ప్రజల్లోకి వెళ్లే కమలనాథులు

**హైదరాబాద్, జూలై 14**

తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని భారతీయ జనతా పార్టీ ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో కార్యాచరణను ముమ్మరం చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పార్టీ బలోపేతంతో పాటు ప్రజల్లో ఆదరణ పెంచుకోవడంపై దృష్టి సారించిన బీజేపీ, కీలక ప్రభావం ఉన్న కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో ప్రత్యేక వ్యూహంతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల మద్దతు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉందనే అంచనాతో ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు సమాచారం.

**సింగరేణిపై ప్రత్యేక దృష్టి**

ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో విస్తరించిన సింగరేణి సంస్థ ప్రభావం దాదాపు 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కార్మికులు, వారి కుటుంబాలకు చేరువయ్యే కార్యక్రమాలను

మిగతా 3వ పేజీలో..

## బ్రిక్స్ ట్రేడ్ యూనియన్ సమ్మిట్‌కు
# హైదరాబాద్ ఆతిథ్యం

- మూడు రోజుల పాటు అంతర్జాతీయ సదస్సు నిర్వహణ
- కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, మంత్రి గడ్డం వివేక్ ప్రారంభం
- కార్మిక సంక్షేమం, సామాజిక భద్రతపై విస్తృత చర్చలు
- బ్రిక్స్ దేశాల మధ్య సహకారానికి కొత్త ఊతం

**హైదరాబాద్, జూలై 14**

"బ్రిక్స్ దేశాల మధ్య సహకారం మరింత బలోపేతమైతే కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడతాయి" అని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ అన్నారు. హైదరాబాద్‌లోని మారియట్ హోటల్‌లో మంగళవారం ప్రారంభమైన బ్రిక్స్ ట్రేడ్ యూనియన్ ఫోరం సమ్మిట్–2026ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి ఆయన ప్రారంభించారు. జూలై 14 నుంచి 16 వరకు మూడు రోజుల పాటు

మిగతా 3వ పేజీలో..




## సింగరేణిని మరింత
# బలోపేతం చేస్తాం

- గత ప్రభుత్వాలవల్ల సింగరేణి కార్మికుల్లో పెరిగిన అభద్రత
- సింగరేణి లైఫ్ లైన్ తాడిచెర్ల బ్లాక్ 2 బొగ్గు గని
- కేటీకే8 గనిలో సింగరేణి భరోసా యాత్రలో
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

2





## ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక రూపొందించుకోవాలి

- ఎల్‌నినో దృష్ట్యా రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల సూచన

2

## వర్షా కాలంలోనూ
# వేసవి సెగ

- గతేడాది కంటే భారీగా పెరిగిన వినియోగం
- రోజుకు 82 మిలియన్ యూనిట్లకు చేరిక



3




## ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు

- బీఆర్ఎస్ దోపిడీ వల్లే రూ.8.21 లక్షల కోట్ల అప్పుల భారం
- రెండున్నరేళ్లలోనే రూ.2.08 లక్షల కోట్ల అసలు, వడ్డీలు చెల్లించాం
- అప్పులు కడుతూనే అదనపు సంక్షేమ పథకాల అమలు
- మల్లమ్మకుంట భూసేకరణ వేగవంతం చేయాలని కలెక్టర్‌కు ఆదేశాలు
- రైతులను ఇబ్బంది పెట్టం.. సరైన పరిహారం అందిస్తాం
- జులేకల్ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

3



2

## ఎన్యూమరేషన్ ఫారాలు పూరించి త్వరగా ఇవ్వండి

# కీలక బిల్లులపై కేంద్రం దృష్టి

- ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదం పొందేలా ఎన్డీఏ కసరత్తు
- మహిళా రిజర్వేషన్ అమలుకు వేగవంతమైన చర్యలు
- డీలిమిటేషన్, జమిలి ఎన్నికల ప్రతిపాదనలకు ప్రాధాన్యం
- ఎన్నికల సంస్కరణలు, వక్ఫ్ చట్ట సవరణపై దృష్టి

2



## మహిళా సాధికారత సమాజ భద్రతకు బలమైన పునాది

- మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి

**మేడ్చల్, జూలై 14:**

మహిళల సాధికారత సమాజ భద్రతకు బలమైన పునాది అని, సమాజంలో మహిళల భద్రతను కేవలం చట్టపరమైన అంశంగా కాకుండా,

మిగతా 3వ పేజీలో..



# తెలంగాణ రహదారి ప్రాజెక్టులకు వేగం పెంచాలి: రేవంత్ రెడ్డి



**మొదటిపేజీ తరువాయి**

కోరారు. ఢిల్లీలో మంగళవారం జరిగిన సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు జాతీయ రహదారి ప్రాజెక్టులపై ఇద్దరూ విస్తృతంగా చర్చించారు.

**ఆర్ఆర్ఆర్‌కు ప్రాధాన్యం**

ప్రాంతీయ వలయ రహదారి ఉత్తర భాగానికి ఇప్పటికే 95 శాతం భూసేకరణ పూర్తయిందని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్ర మంత్రిమండలి నుంచి త్వరగా అనుమతులు మంజూరు చేసి ఉత్తర, దక్షిణ భాగాల్లో ఒకేసారి పనులు ప్రారంభిస్తే నిర్మాణం వేగంగా పూర్తికావడంతో పాటు వ్యయం కూడా తగ్గుతుందని వివరించారు.

**కొత్త రహదారుల ప్రతిపాదనలు**

హైదరాబాద్ నుంచి అమరావతి వరకు గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారికి అనుమతి ఇవ్వాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే భవిష్యత్ నగరం నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు 12 వరుసల జాతీయ రహదారిని మంజూరు చేయాలని కోరారు. ఈ మార్గం అందుబాటులోకి వస్తే హైదరాబాద్-విజయవాడ మధ్య దూరం సుమారు 100 కిలోమీటర్లు తగ్గడంతో పాటు సరుకు రవాణా మరింత వేగవంతం అవుతుందని వివరించారు.

**ఇతర ప్రాజెక్టులపై వినతి**

మన్ననూరు-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు అవసరమైన అటవీ శాఖ అనుమతులు త్వరగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్-మంచిర్యాల మధ్య ప్రస్తుతం ఉన్న రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా ఆరు వరుసల కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి కూడా ప్రతిపాదనలు సమర్పించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వమే చేపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు.



# సింగరేణిని మరింత బలోపేతం చేస్తాం

**జయశంకర్ భూపాలపల్లి, జూలై 14 :**

గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాల వల్ల సింగరేణి కార్మికులలో అభద్రత, ఆందోళన పెరిగిపోయిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆరోపించారు. జిల్లాలోని సింగరేణి కేటీకే 8 , తాడిచెర్ల బ్లాక్ 2 గనులలో సింగరేణి భరోసా యాత్రలో భాగంగా బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అప్పని శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించగా మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా దేశ అభివృద్ధికి ఇంధనంగా నిలుస్తున్న సింగరేణి కార్మికుల కృషి దేశానికి ఎంతో విలువైనదని కొనియాడారు. సింగరేణిని దేశంలోనే అత్యంత కీలకమైన ప్రభుత్వరంగ సంస్థగా బలోపేతం చేయాల్సిన గత ప్రభుత్వాలు రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్(డిఎంఎఫ్) నిధుల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జెన్‌కో సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ.9,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ బకాయిల కారణంగా సంస్థపై అనవసర ఆర్థిక భారం పడుతోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నామినేషన్ విధానంలో తాడిచెర్ల 2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడంతో సింగరేణి లైఫ్ లైన్ తాడిచెర్ల బ్లాక్ 2 బొగ్గు గల్లీగా మారిందని అన్నారు. సింగరేణి పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిని మరింత బలోపేతం చేసి,పారదర్శక పాలనతో కార్మికుల సంక్షేమాన్ని కాపాడుతూ సంస్థను తిరిగి లాభాల బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. రామచంద్రరావు మాట్లాడుతూ సింగరేణి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిదని చెప్పారు. కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. సింగరేణి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని, కార్మికుల ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్నీ బీజేపీ సహించదని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, వెంకటరమణారెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, రామారావు పటేల్, బీజేపీ రాష్ట్ర, కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, బీఎంఎస్ నాయకులు, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ఫారాలు పూరించి త్వరగా ఇవ్వండి


- **ఓటర్లకు సీఈవో సుదర్శన్ రెడ్డి సూచన**

**హైదరాబాద్, జూలై 14 :**

రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎసఐఆర్ కార్యక్రమంలో భాగంగా తీసుకున్న ఎన్యూరేషన్ ఫారాలను పూర్తి చేసి బీఎల్‌వోలకు వెంటనే అందజేసి మీ అమూల్యమైన ఓటు హక్కును కాపాడుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఓ ప్రకటనలో ఓటర్లకు పిలుపునిచ్చారు. ఎలాంటి తప్పులు లేకుండా ఫారాలు పూరించి పాస్‌పోర్టు సైజ్ ఫొటో అతికించి బీఎల్‌వోలకు అందజేయాలని కోరారు. ఎన్యూమరేషన్ ఫారంలో తప్పనిసరిగా ఓటరు సంతకం, తేదీతోపాటు బీఎల్‌వోల సంతకం ఉండేలా చూసుకోవాలన్నారు. అందజేసిన రెండు ఎన్యూమరేషన్ ఫారాల్లో ఒకటి బీఎల్‌వోలకు ఇవ్వాలని, మరొకటి ఓటరు Y భద్రపరుచుకోవాలని సూచించారు. పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను బీఎల్‌వోలకు ఇస్తేనే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో పేరు నమోదు అవుతుందని స్పష్టం చేశారు. 2002 ఓటరు జాబితాలో ఓటరు వివరాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా నింపాలని, ఒకవేళ అలాంటి వివరాలు లేకపోయినా ప్రస్తుత వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాలను నింపి బీఎల్‌వోలకు అందజేయాలని తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 3,38,26,448మంది ఓటర్లలో ఇప్పటివరకు 1,66,70,610మంది (49.28%) తమ ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించారన్నారు. 'సర్' ప్రక్రియ మరో పది రోజుల్లో ముగుస్తుందన్నారు.

# ప్రపంచస్థాయి ప్రమాణాలతో విమానాశ్రయాలు

- **ఎంఆర్‌వో, ఎయిర్ కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలి**
- **కాకతీయ సంస్కృతికి అద్దం పట్టేలా వరంగల్ ఎయిర్‌పోర్టు**
- **ఆదిలాబాద్‌కు అవసరమైన భూ సేకరణ చేపడతాం**
- **కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**ఢిల్లీ, జూలై 14:**

రాష్ట్రంలో నిర్మించనున్న వరంగల్(మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యూహాత్మకంగా, వాణిజ్యపరంగా వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు ఉన్న మెరుగైన పరిస్థితులను సీఎం వివరించారు. కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలోని పౌరవిమానయాన శాఖ కార్యాలయంలో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ విమానాశ్రయ పనులపై సుదీర్ఘంగా చర్చించారు. రైలు, రోడ్డు మార్గాలతో అనుసంధానమై ఉండడంతోపాటు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఇతర పరిశ్రమలతో వరంగల్ కీలక నగరంగా ఉందని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో పారిశ్రామికంగా మరింతగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రికి తెలియజేశారు. ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలతోపాటు నల్గొండ జిల్లాలకు కేంద్రంగా వరంగల్ ఉంటుందని తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలో ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్), ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే భూ సేకరణ పూర్తి చేసినందున టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కోరారు. 2028 జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్టు పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లపై కేంద్ర మంత్రి, సీఎం చర్చించారు. వరంగల్‌కు ఘనమైన చరిత్ర ఉన్నందున కాకతీయ చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా డిజైన్లు ఉండాలని భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. అందుకు కేంద్ర మంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఎయిర్‌పోర్టుతోపాటు పౌర విమానాశ్రయం నిర్మించాలని విజ్ఞప్తి చేస్తూ రెండింటికి అవసరమైన భూమిని సేకరించి అందజేస్తామని సీఎం తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలో మాదిరే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోనూ ఎంఆర్‌వో, ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు నెలకొల్పాలన్నారు. వరంగల్, ఆదిలాబాద్ రెండు విమానాశ్రయాల్లోనూ విమాన శిక్షణ సంస్థలు (ఎఫ్‌టీవో) నెలకొల్పాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హుస్సేన్ సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీకి సీ ప్లేన్‌లు నడిపే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి విన్నవించగా ప్రతిపాదనలు సమర్పించాలని కేంద్ర మంత్రి సూచించారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్, పౌరవిమానయాన శాఖ సెక్రటరీ మురళీధర్ మోహోల్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ విపిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదు : రేవంత్ రెడ్డి**

అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదని, రాజకీయాలు ఎన్నికల సమయానికే పరిమితం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడారు. దేశాల అభివృద్ధిలో విమానాశ్రయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. తెలంగాణలోనూ విమానాశ్రయాల అభివృద్ధి ద్వారా యువతకు ఉద్యోగాల కల్పన, అభివృద్ధికి తాము పాటుపడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ అంశాల్లో తమకు సహకరిస్తుందని, ఎక్కడైనా సమస్యలుంటే కేంద్ర మంత్రులను కలిసి చర్చిస్తున్నామని తెలిపారు. ఏవైనా సమాచార లోపం ఉంటే దానిని పరస్పరం మార్చుకోవడం ద్వారా అధిగమిస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీకి వస్తున్నామని, దానిపైనా రాజకీయంగా విమర్శలు చేయడం తగదని సీఎం హితవు పలికారు.

**తెలంగాణ మాదిరే ఇతర రాష్ట్రాలూ స్పందించాలి : రామ్మోహన్ నాయుడు**

విమానాశ్రయాలతోనే అనేక దేశాలు అభివృద్ధి చెందాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రాష్ట్రాలు పోటీపడుతున్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనంత త్వరగా తెలంగాణ ప్రభుత్వం విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణ చేసి ఇచ్చి చరిత్ర సృష్టించిందని అభినందించారు. ఇంత త్వరగా స్పందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కేంద్ర మంత్రి చెప్పారు. భూ సేకరణ, ఇతర అంశాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాలు తెలంగాణ మాదిరే స్పందించాలని కేంద్రం మంత్రి సూచించారు. వరంగల్ సంస్కృతికి అద్దం పట్టేలా విమానాశ్రయ డిజైన్ ఉంటుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

**ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులు ప్రారంభించాలి**

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి ఇప్పటికే 95 శాతం భూసేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి కేంద్ర క్యాబినెట్ అనుమతి ఇప్పించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి గడ్కరీతో ఢిల్లీలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఆర్ఆర్ఆర్ రెండువైపులా ఏకకాలంలో పనులు ప్రారంభమైతే నిర్మాణం త్వరగా పూర్తవుందుని, నిర్మాణ వ్యయం తగ్గుతుందని సీఎం తెలిపారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధానికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మిస్తామని ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్నందున వెంటనే ఆ రహదారికి అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి దుగా బందరు పోర్ట్‌కు 12 వరుసల రహదారి మంజూరు చేస్తే హైదరాబాద్‌విజయవాడల మధ్య 100 కిలోటర్ల దూరం తగ్గుతుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను బందరు పోర్ట్‌కు సరకు రవాణా వేగవంతమవుతుందని సీఎం వివరించారు. మన్ననూరుశ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి అటవీ శాఖ అనుమతులు ఇప్పించేందుకు కృషి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్ధరీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. నల్లమల అభయారణ్యం, శ్రీశైలం ఆలయం, శ్రీశైలం జలాశయాలు ఈ కారిడార్ పరిధిలో ఉంటాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ఉన్న రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా మంచిర్యాల నుంచి హైదరాబాద్‌కు ఆరు వరుసల ప్రత్యామ్నాయ రహదారికి అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యామ్నాయ రహదారికి అవసరమైన భూ సేకరణ తాము చేపడతామని సీఎం తెలిపారు. ఈ ప్రత్యామ్నాయ రహదారి వ్యవసాయ, వ్యాపారపరంగా నూతన అవకాశాలను సృష్టిస్తుందని సీఎం తెలిపారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్ దితరులు పాల్గొన్నారు.

# కీలక బిల్లులపై కేంద్రం దృష్టి

**న్యూఢిల్లీ, జూలై 14**



రానున్న పార్లమెంట్ సమావేశాల్లో కీలక బిల్లులను ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మహిళా రిజర్వేషన్ అమలు, నియోజకవర్గాల పునర్విభజన, జమిలి ఎన్నికలు, ఎన్నికల సంస్కరణలు, వక్ఫ్ చట్ట సవరణ వంటి అంశాలకు ఈ సమావేశాల్లో అధిక ప్రాధాన్యం లభించే అవకాశం ఉందని తెలుస్తోంది. వీలైనంత వరకు ఈ బిల్లులను పార్లమెంట్ ఆమోదం పొందేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

**మహిళా రిజర్వేషన్, జమిలిపై కసరత్తు**

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కోసం అవసరమైన డీలిమిటేషన్ ప్రక్రియను పూర్తి చేసే దిశగా కేంద్రం చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల నియోజకవర్గాల పునర్విభజన అనంతరం మహిళా రిజర్వేషన్ అమలుకు మార్గం సుగమం చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే జమిలి ఎన్నికల ప్రతిపాదనపై కూడా ఉమ్మడి పార్లమెంటరీ కమిటీ సిఫార్సుల ఆధారంగా ముందుకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**ఎన్నికల సంస్కరణలకు ప్రాధాన్యం**

ప్రజాప్రాతినిధ్య చట్టంలో పలు మార్పులు తీసుకురావడంపై కూడా కేంద్రం దృష్టి సారించినట్లు సమాచారం. ఎన్నికల వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థంగా మార్చే లక్ష్యంతో కొన్ని కీలక ప్రతిపాదనలను పరిశీలిస్తున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ అంశాలపై అధికారికంగా బిల్లులు సభలో ప్రవేశపెట్టిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

**వక్ఫ్ చట్టంలో మార్పులు**

వక్ఫ్ బోర్డు చట్ట సవరణకు సంబంధించిన బిల్లును కూడా ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత పెంపు, డిజిటలైజేషన్, పరిపాలనా సంస్కరణలు, మహిళల ప్రాతినిధ్యం వంటి అంశాలకు ప్రాధాన్యం కల్పించే ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం.

**రాజకీయంగా కీలక సమావేశాలు**

ఈ బిల్లులపై అధికార, ప్రతిపక్షాల మధ్య విస్తృత చర్చ జరిగే అవకాశం ఉంది. వివిధ రాజకీయ పార్టీల అభిప్రాయాలు, పార్లమెంటరీ కమిటీల సిఫార్సులు, సభలో జరిగే చర్చల అనంతరం తుది నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో ఈ పార్లమెంట్ సమావేశాలు దేశ రాజకీయాల్లో కీలక మలుపుగా మారనున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక రూపొందించుకోవాలి

**హైదరాబాద్, జూలై 14 :**

రాష్ట్రంతోపాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదవుతుందని, కృష్ణా, గోదావరి ఆయకట్టు ప్రాంతాల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందని, అందుకనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన సూచనలు చేశారు. వ్యవసాయ, నీటిపారుదల, భూగర్భ జ□, భారత వాతావరణ శాఖ(ఐఎండీ) అధికారులు సమన్వయంతో భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. జొన్న, సజ్జ, కొర్ర, పెసర, మినుము, కంది వంటి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని, శాస్త్రవేత్తలు సూచించినట్లు తక్కువ కాలంలో పండే, తక్కువ నీరు అవసరమయ్యే అధిక దిగుబడి పంట రకాలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. ఐఐఎంఆర్ డైరెక్టర్ మాట్లాడుతూ కొర్ర, సజ్జ, జొన్న వంటి చిరుధాన్యాల సాగును పెంచాలని రైతులకు సూచించారు. ఐఎండీ హైదరాబాద్ సంచాలకురాలు స్టెల్లా మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటివరకు సాధారణం కంటే 30 నుంచి 35 శాతం వరకు తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. వచ్చే మూడు నెలల్లో కూడా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున తక్కువ నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు మాట్లాడుతూ ఎగువ రాష్ట్రాల్లో కూడా వర్షపాతం తక్కువగా ఉండటంతో కృష్ణా, గోదావరు.ల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో నీటి మట్టం మరింత తగ్గే అవకాశం ఉన్నందున వరి, చెరకు వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలకు బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని భూగర్భ జలాల శాఖ డైరెక్టర్ రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి కె.సురేంద్రమోహన్, వ్యవసాయ శాఖ సంచాలకుడు బి.గోపి, సహకార శాఖ ప్రత్యేక సంచాలకుగు రాహుల్ రాజ్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్తాస్ జానయ్య, ఇరిగేషన్ ఇంజినీర్‌ఇన్‌చీఫ్ మధుసూదన్ రావు, భూగర్భ జలాల శాఖ సంచాలకుడు లక్ష్మణ్, భారత చిరుధాన్యాల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ సత్యవతి, ఐఎండీ శాస్త్రవేత్త డాక్టర్ శ్రావణి, భారత నూనెగింజల



పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ సురేష్, మెట్ట పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ కె.వి.రావు, వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ మహాదేవప్ప పాల్గొన్నారు. ఆయా రంగాలకు సంబంధించిన నిపుణులు రైతులకు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే పంటల నిర్వహణ, నీటి వినియోగం, ప్రత్యామ్నాయ పంటల సాగు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై పలు సూచనలు చేశారు.

# ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు

**వడ్డేపల్లి, జూలై 14 :**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని నిలువునా దోపిడీ చేసి రూ.8 లక్షల 21 వేల కోట్ల అపారమైన అప్పుల ఊబిలోకి నెట్టేసిందని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం జులేకల్ గ్రామంలో ఏఐసీసీ సెక్రటరీ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్సీ సంపత్ కుమార్ అధ్యక్షతన మంగళవారం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. నాడు తాము రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్‌తో, ధనిక రాష్ట్రంగా అప్పగిస్తే గత పాలకుల పదేళ్ల అనాలోచిత నిర్ణయాలు, అవినీతి వల్ల తెలంగాణ అప్పులకుప్పగా మారిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆర్థిక భారం పడిందని డిప్యూటీ సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేళ్ల కాలంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన అప్పులకు సంబంధించి రూ.2 లక్షల 8 వేల కోట్ల అసలు, వడ్డీలను బ్యాంకులకు చెల్లించాల్సి వచ్చిందని వెల్లడించారు. ఆ నిధులను ఏం చేశారయ్యా అంటే రాష్ట్రంపై పడి దోపిడీ చేశారు తప్ప రాష్ట్ర ప్రజలకు పైసా మేలు చేయలేదని విమర్శించారు. ఇంత ఆర్థిక సంక్షోభంలోనూ తాము ప్రతినెలా రూపాయి రూపాయి పోగేస్తూ పాత అప్పులు కడుతూనే సంక్షేమ పథకాలను విజయవంతంగా కొనసాగిస్తున్నాం అని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఆ ప్రభుత్వం ప్రారంభించిన షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి వంటి పథకాలను కొనసాగిస్తున్నామని, వీటితోపాటు అదనంగా అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. తమ ప్రభుత్వం ప్రతినెలా ఉద్యోగులకు సకాలంలో జీతాలు, రైతులకు ఉచిత కరెంట్ ఇస్తోందని, మహిళల ఉచిత ప్రయాణానికి రూ.12 వేల కోట్లను ఆర్టీసీకి చెల్లించిందని వివరించారు. రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు, అంతర్జాతీయ ప్రమాణాలతో వంద ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాగిజావతో కూడిన ఉదయం అల్పాహారం వంటి విప్లవాత్మక మార్పులు తెచ్చామని చెప్పారు. రాబోయే నవంబర్‌లో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభించబోతున్నామని ప్రకటించారు.

**మళ్లీ వచ్చి ఏం బంద్ చేస్తారు?**

పదేళ్లపాటు రాష్ట్రాన్ని నిలువునా దోపిడీ చేసి ప్రజలను తాకట్టు పెట్టిన వారు ఇప్పుడు మళ్లీ వస్తున్నామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మళ్లీ అధికారంలోకి వచ్చి ఏం చేస్తారు? పేదలకు ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కట్ చేస్తారా.. ప్రతి కుటుంబానికి ఇస్తున్న సన్న బియ్యాన్ని ఆపేస్తారా.. కోటి 15 లక్షల కుటుంబాలకు రక్షణగా నిలిచే రూ.5 లక్షల ఇందిరమ్మ బీమాను రద్దు చేస్తారా.. లేక మహిళల ఉచిత బస్సు ప్రయాణాన్ని, డ్వాక్రా మహిళలకు అందిస్తున్న రూ.76 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను బంద్ చేస్తారా అని బీఆరఎస్ నాయకులను ప్రశ్నించారు.

**మల్లమ్మకుంట భూసేకరణకు ఆదేశిస్తాం**

పాలమూరు జిల్లా వలసల నివారణకు, వెనుకబడిన ప్రాంతాల సాగునీటి అవసరాలు తీర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం పునరుద్ఘాటించారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నార్లాపూర్ నుంచి ఉద్దండాపూర్ వరకు పెండింగ్ పనులను వేగవంతం చేశామని, భూసేకరణ నిధులన్నింటినీ క్లియర్ చేశామని చెప్పారు. ఆర్డీఎస్ పరిధిలోని తుమ్మిళ్ల ప్రాజెక్టులో భాగంగా మల్లమ్మకుంట రిజర్వాయర్ నింపడానికి అవసరమైన 573 ఎకరాల భూసేకరణ ప్రక్రియను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఈ రోజే ఆదేశించనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 87,500 ఎకరాలకు సాగునీరు అందుతుందని భరోసా ఇచ్చారు. భూమితో రైతుకు ఉండే భావోద్వేగ బంధం తమ ప్రభుత్వానికి బాగా తెలుసని భట్టి విక్రమార్క అన్నారు. ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా, తక్కువ ధర నిర్ణయించి ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉండబోదని స్పష్టం చేశారు. ఈ సభలో మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, స్థానిక పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి మాట్లాడారు. కాగా, వడ్డేపల్లి మండలం శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఏఐసీసీ సెక్రటరీ సంపత్, చిక్కుడు వంశీకృష్ణ, షాద్‌నగర్ ఎమ్మెల్యే పీర్లపల్లి శంకర్, కార్పొరేషన్ చైర్మన్లు సరిత, గట్టు తిమ్మప్ప, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నర్సింగరావు స్వాగతం పలికారు.

**నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాయే ధ్యేయం : భట్టి**

**– జిల్లాలో రూ.376.25 కోట్ల విలువైన సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవాలు**

ఎర్రవల్లి : నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాయే ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యుత్ ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అలంపూర్ నియోజకవర్గంలోని జులేకల్, పచ్చర్ల, పుల్లూరు, మేడికొండ ప్రాంతాల్లో నిర్మించిన 33/11 కెవి ఉప కేంద్రాలను మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి ప్రారంభించారు. అలాగే ఎర్రవల్లి మండల కేంద్రం వద్ద రూ.155 కోట్లతో 220/132/33 కెవి ఉపకేంద్రం నిర్మాణానికి కూడా ఇక్కడే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేశారు. అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రసంగించారు. జోగులాంబ గద్వాల జిల్లావ్యాప్తంగా మంగళవారం రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవాలు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, ఆలంపూర్, అచ్చంపేట, షాద్‌నగర్, జడ్చర్ల ఎమ్మెల్యేలు విజయుడు, చిక్కుడు వంశీకృష్ణ, శంకర్, అనిరుద్ రెడ్డి, గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్, టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండి జితేష్ వి పాటిల్, సంస్థ డైరెక్టర్లు శివాజీ, నరసింహులు, రూరల్ జోన్ సీఈ బాలస్వామి, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఇన్‌చార్జి ఎసఈ నాగరాజు, డీఈ రవిప్రసాద్, ఇతర ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, జిల్లా నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిక్స్ ట్రేడ్ యూనియన్ సమ్మిట్‌కు హైదరాబాద్ ఆతిథ్యం

**మొదటిపేజీ తరువాయి**

ఈ సదస్సు కొనసాగనుంది.

**కార్మిక సంక్షేమంపై చర్చలు**

ప్రపంచ కార్మిక రంగంలో మారుతున్న పరిస్థితులు, కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, ఉపాధి అవకాశాల విస్తరణ, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక అంశాలపై బ్రిక్స్ సభ్య దేశాల ప్రతినిధులు ఈ సదస్సులో చర్చించనున్నారు. వివిధ దేశాల అనుభవాలను పంచుకుంటూ ఉమ్మడి కార్యాచరణపై అభిప్రాయాలను వ్యక్తం చేయనున్నారు.

**తెలంగాణకు గౌరవం**

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ హైదరాబాద్‌కు ఇలాంటి అంతర్జాతీయ సదస్సు ఆతిథ్యం దక్కడం గర్వకారణమన్నారు. పెట్టుబడులు, పరిశ్రమల అభివృద్ధి, ఉపాధి కల్పనతో పాటు కార్మిక సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు.

**సహకారానికి కొత్త వేదిక**

మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో బ్రిక్స్ దేశాలకు చెందిన ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కార్మిక రంగ నిపుణులు పాల్గొని కార్మిక హక్కులు, సుస్థిర ఉపాధి, సామాజిక భద్రత, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సదస్సు బ్రిక్స్ దేశాల మధ్య కార్మిక రంగ సహకారాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు పరస్పర అనుభవాల మార్పిడికి సమర్థ వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. హైదరాబాద్ మరోసారి అంతర్జాతీయ సమావేశాలకు ఆతిథ్యమిస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటోందని పేర్కొన్నారు.

# సమన్వయంతో సమగ్ర ఏర్పాట్లు చేయాలి

- **బ్రిక్స్ అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్ సమావేశంపై సీఎస్ సమీక్ష**

**హైదరాబాద్ జూలై 14 :**

బ్రిక్స్ అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్ సమావేశానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సమగ్ర ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో ఆగస్టు 4, 5 తేదీల్లో నిర్వహించనున్న ఈ సమావేశానికి ఏర్పాట్లను సంజయ్ జాజు సచివాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సును విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల మధ్య సమన్వయంపై ప్రధానంగా చర్చించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో పాటు భారత ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్నారు. 2వ బ్రిక్స్ అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్ సమావేశానికి బ్రిక్స్‌లోని 11 సభ్య దేశాల నుంచి సుమారు 40మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరుకానున్నారు. అదనంగా, భారత ప్రభుత్వానికి చెందిన సుమారు 40మంది సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశంలో చర్చల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం (డీవోపీటీ) సంయుక్త కార్యదర్శి సుశీల్ కుమార్ పటేల్ సమావేశ నిర్వహణకు సంబంధించిన అంశాలపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశం సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాన్ని వివరిస్తూ భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్యం, వైద్య, అత్యవసర వైద్య సేవలు, రవాణా, ప్రొటోకాల్, వసతి, సమావేశ వేదిక నిర్వహణతోపాటు ఇతర లాజిస్టిక్ ఏర్పాట్లలో సహకారం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందజేస్తామని సీఎస్ సంజయ్ జాజు హామీ ఇచ్చారు. సమావేశంలో యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణిప్రసాద్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, జీఏడీ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఏడీజీపీ(శాంతిభద్రతలు) మహేష్ భగవత్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డి, ప్రొటోకాల్ డైరెక్టర్ శివ లింగయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్, జూలై 14:**

తెలంగాణ ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని బీసీ స్టడీ సర్కిల్ యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్కమ్‌మెయిన్స్)2027 ఉచిత శిక్షణ కార్యక్రమానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ కోచింగ్ 2026 ఆగస్టు 24 నుంచి 2027 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. మొత్తం 150మంది అభ్యర్థులకు శిక్షణ అందించనుండగా అందులో వందమంది ఓపెన్ కేటగిరీ ద్వారా 50మంది తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ ప్రిలిమ్స్ అర్హత పొందిన అభ్యర్థుల నుంచి ఎంపిక చేస్తారు.

**ఎంపికైన అభ్యర్థులకు కల్పించే సౌకర్యాలు**

నెలకు రూ.5,000 స్టయిఫండ్(నిబంధనల మేరకు), ఒకేసారి రూ.5,000 పుస్తక భృతి, గ్రంథాలయ సౌకర్యం, నిపుణుల ద్వారా ప్రత్యేక శిక్షణ, స్టడీ మెటీరియల్, మాక్ టెస్టులు, మార్గదర్శకత్వం.

**అర్హతలు**

గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఉత్తీర్ణత. కుటుంబ వార్షిక ఆదాయం. గ్రామీణ ప్రాంతం వారికి రూ.1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంతం వారికి రూ.2 లక్షల లోపు. భారతీయ పౌరుడై తెలంగాణ నివాసి ఉండాలి. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్2027 నిబంధనల ప్రకారం వయోపరిమితి ఉండాలి.

**ముఖ్యమైన తేదీలు**

దరఖాస్తుల ప్రారంభం: 1572026, ఆన్‌లైన్ దరఖాస్తులు 1772026 నుంచి 782026 వరకు. హాల్ టికెట్ల డౌన్‌లోడ్: 1382026 నుంచి, స్క్రీనింగ్ టెస్ట్: 1682026, ఫలితాలు: 1982026, ధ్రువపత్రాల పరిశీలన: 2182026 నుంచి తరగతుల ప్రారంభం: 2408202. ఆసక్తి గల అభ్యర్థులు తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ విజ్ఞప్తి కోరారు.

## తెలంగాణలో అధికారమే లక్ష్యం..
# సింగరేణి నుంచే ఆపరేషన్?

**మొదటిపేజీ తరువాయి**

బీజేపీ చేపడుతోంది. సింగరేణి భరోసా యాత్రల ద్వారా కార్మికులతో ప్రత్యక్షంగా మమేకమవుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వివరిస్తోంది.

**తాడిచర్ల బ్లాక్ ప్రచారంలో ప్రధాన అస్త్రం**

తాడిచర్ల బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి వేలం ప్రక్రియ లేకుండానే కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని బీజేపీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చొరవతో ఈ కేటాయింపు సాధ్యమైందని పేర్కొంటూ, సింగరేణి అభివృద్ధికి కేంద్రం అండగా నిలుస్తోందనే సందేశాన్ని కార్మికుల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.

**క్షేత్రస్థాయిలో మమేకం**

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుతో పాటు ఇతర నాయకులు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు. స్థానిక ప్రజలతో కలవడం, చిన్నచిన్న వ్యాపార కేంద్రాలను సందర్శించడం, స్థానిక ఆహారాన్ని ఆస్వాదించడం వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కేంద్ర మంత్రుల వరుస పర్యటనల ద్వారా తెలంగాణపై పార్టీ అధిష్ఠానం ప్రత్యేక దృష్టి పెట్టిందనే సంకేతాలను కూడా పంపిస్తున్నట్లు భావిస్తున్నారు.

**ఎన్నికల వ్యూహంపై దృష్టి**

అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ ముందస్తుగానే సంస్థాగతంగా బలపడటంతో పాటు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుకోవడమే బీజేపీ వ్యూహంగా రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఒకవైపు పార్టీ యంత్రాంగాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, మరోవైపు తమ పాలన, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ఎన్నికల నాటికి బలమైన రాజకీయ పునాది వేసుకోవాలని కమలనాథులు ప్రయత్నిస్తున్నట్లు అభిప్రాయపడుతున్నారు.

# వర్షా కాలంలోనూ వేసవి సెగ

**హైదరాబాద్,జూలై 14:**

ఎండల ప్రభావంతో గ్రేటర్ హైదరాబాద్‌లో విద్యుత్ డిమాండ్ భారీగా నమోదవుతోంది. అధిక ఉష్ణోగ్రతలతో ఏసీలు, కూలర్ల వాడకం పెరిగిందని విద్యుత్‌శాఖ అధికారులు చెబుతున్నారు. గతేడాది జూలై రెండు వారాల్లో రోజువారీ విద్యుత్ వినియోగం 6171 మిలియన్ల యూనిట్లు ఉండగా, ఈ ఏడాది జూలై 11 తేది నాటికి 7182 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదవుతోంది. నగరంలో సాధారణం కంటే 45 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాబోయే వారం రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో 23 డిగ్రీలు పెరిగే అవకాశాలుంటాయని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ జిల్లాలో సోమవారం గరిష్ఠంగా 36.7 డిగ్రీలు, కనిష్ఠం - 25.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో భానుడి భగ.. భగలకు నగరవాసులు అల్లాడిపోతున్నారు. వర్షాకాలం లోనూ వేసవి తరహాలో పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో నగరవాసులు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. జూన్ 1 నుంచి జూలై 13 వరకు హైదరాబాద్ జిల్లాలో సాధారణంగా 175 మిల్లిటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 100.1 మిల్లిటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. ఇది సాధారణం కంటే 43 శాతం తక్కువని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రంగారెడ్డి జిల్లాలో సాధారణం కంటే 26 శాతం, మేడ్చల్ మల్కాజిగిరిలో 54 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 28 తక్కువ వర్షపాతం ఈ సీజన్‌లో నమోదైంది. మరో వారం రోజులు భారీ వర్ష సూచనలు కన్పించడం లేదని బేగంపేట సీనియర్ వాతావరణశాఖ అధికారి జీఎన్ఆర్ఎస్ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం సాధారణం కంటే 34 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నగరంలో నమోదవుతున్నాయి. మరో 23 డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది.



# డీజీపీని కలిసిన బాక్సర్, డీఎస్పీ నిఖత్ జరీన్

**హైదరాబాద్, జూలై 14:**

అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన బాక్సింగ్ ఛాంపియన్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)గా విధులు నిర్వహిస్తున్న నిఖత్ జరీన్ డీజీపీ కార్యాలయంలో డీజీపీ సి.వి. ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ ఆనంద్ నిఖత్ జరీన్ సాధించిన విశిష్ట విజయాలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి భారతదేశానికి, రాష్ట్రానికి ఎనలేని గౌరవాన్ని తీసుకువచ్చారని ప్రశంసించారు. ఆమె విజయాలు తెలంగాణ యువతకు, ముఖ్యంగా మహిళా క్రీడాకారిణులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ జాతీయ, అంతర్జాతీయ బాక్సింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రానికి, దేశానికి, తెలంగాణ పోలీసు శాఖకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇప్పటి వరకు కనబరిచిన క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావంతోనే ముందుకు సాగాలని ఆమెకు సూచించారు. తాను కూడా క్రీడాకారుడిగా ఉన్న అనుభవాన్ని పంచుకున్న డీజీపీ, క్రీడల్లో విజయం సాధించాలంటే కఠినమైన క్రమశిక్షణ, నిరంతర శ్రమ, శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం అత్యంత అవసరమని అన్నారు. లక్ష్యంపై ఏకాగ్రతతో ముందుకు సాగుతూ యువతకు ఆదర్శంగా నిలవాలని, ఒకవైపు పోలీసు అధికారిణిగా బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూనే మరోవైపు అంతర్జాతీయ బాక్సింగ్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిఖత్ జరీన్ మాట్లాడుతూ తన క్రీడా ప్రతిభను గుర్తించి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ పోలీసు శాఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకాన్ని తాను ఒక గొప్ప గౌరవంగా, మరింత బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. దేశానికి మరిన్ని పతకాలు సాధించి, రాష్ట్రానికి, తెలంగాణ పోలీసు శాఖకు అంతర్జాతీయ వేదికలపై మరింత గౌరవం తీసుకురావడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నిఖత్ జరీన్ స్పష్టం చేశారు.

# మహిళా సాధికారత సమాజ భద్రతకు బలమైన పునాది

**మొదటిపేజీ తరువాయి**

సామాజిక బాధ్యతగా భావించాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి పేర్కొన్నారు. మంగళవారం ఎల్బీనగర్, ఉప్పల్ జోన్ పరిధిలోని ఎస్.హెచ్.జీ మహిళల కోసం నాగోల్ లో మంగళవారం వైభవంగా జరిగిన 'మీ సురక్ష - సహచరి' కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తమ కమిషనరేట్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కార్యక్రమం తెలంగాణ పోలీసింగ్‌కు సరికొత్త దిశానిర్దేశం చేస్తోందని, ఇది ఒక విప్లవాత్మక కార్యక్రమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాలు (ఎస్.హెచ్.జీ ) మహిళలతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడాన్ని పోలీస్ కమ్యూనిటీ లక్ష్యంగా పెట్టుకుందని.. మహిళల రక్షణ, సాధికారత, కుటుంబ సంక్షేమం, సామాజిక భద్రత అనే నాలుగు ప్రధాన స్తంభాలపై రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమం, పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు మహిళల్లో భద్రతా భావనను పెంపొందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ను భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, పోలీస్ శాఖ, స్థానిక సమాజం కలిసి పనిచేసే సమగ్ర నమూనాగా 'సహచరి' రూపొందింది. సమస్య వచ్చిన తర్వాత స్పందించడం కాదు... సమస్యలు తలెత్తకుండా ముందుగానే నివారించడం, బాధిత మహిళలకు అండగా నిలవడం, అవసరమైన చట్టపరమైన, మానసిక, సామాజిక సహాయాన్ని అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను కమ్యూనిటీ సేఫ్టీ అంబాసిడర్లుగా తీర్చిదిద్దుతూ, చట్టాలపై అవగాహన కల్పించి, ప్రజల భాగస్వామ్యంతో భద్రమైన, సురక్షితమైన సమాజ నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. మొదటి దశలో 3,195 మంది సహాయక సంఘాల మహిళలకు శిక్షణ అందించి, వారి ద్వారా 2.70 లక్షల మహిళల్లో మహిళా భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన, రోడ్డు భద్రత, చట్టాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ "మీ సురక్ష - సహచరి" ద్వారా ప్రతి ఇంటికి భద్రత, ప్రతి మహిళకు శక్తిని అందించాలనేది ప్రధాన ఉద్దేశ్యం. మొదటి దశలో వేలాది మంది స్వయం సహాయక సంఘాల మహిళలను కమ్యూనిటీ సేఫ్టీ అంబాసిడర్లుగా తీర్చిదిద్దనున్నామని, మహిళలు, పిల్లల భద్రత, సైబర్ నేరాల నివారణ, డ్రగ్స్ నిర్మూలన మరియు రోడ్డు భద్రతపై వీరికి ప్రత్యేక అవగాహన కల్పిస్తామన్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్, సెర్ప్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాయని సీపీ చెప్పారు. శిక్షణ పొందిన మహిళలు కమిషనరేట్ పరిధిలో ఎస్.హెచ్.జీ మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని, ఈ కార్యక్రమం ద్వారా నేర నిరోధంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, పోలీస్‌కమ్యూనిటీ సంబంధాలను బలోపేతం చేయడం, సురక్షితమైన సమాజ నిర్మాణానికి తోడ్పడడం ప్రధాన లక్ష్యమన్నారు. సామాజిక భద్రతా అంబాసిడర్లు తమ పరిధిలోని ఎన్.హెచ్.ఓలతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, నేరాలను సకాలంలో పోలీసులకు తెలియజేసేలా ప్రజలను ప్రోత్సహించడం, గ్రామీణ స్థాయిలో పోలీస్‌కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం వంటి బాధ్యతలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా పాల్గొనే మహిళలు పోలీస్ స్టేషన్లు, మహిళా పోలీస్ స్టేషన్లు, భరోసా కేంద్రాలు, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ కేంద్రాలు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను సందర్శించి పోలీస్ సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందడంతోపాటు ఆయా సంస్థల పనితీరును తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ, ఉప్పల్ డీసీపీ సురేష్ కుమార్, డిసిపి లక్ష్మి, ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య, నాగోల్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ, ఉప్పల్ సీఐ రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై వెంటనే కేసు పెట్టాలి

**హైదరాబాద్,జూలై 14 :**

రక్తం చిందిస్తే వానలు బాగా వస్తాయని, పంటలు పండుతాయని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. ఆయనపై వెంటనే కేసు నమోదు చేయాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను కోరారు. మన పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఏమాత్రం ప్రొఫెషనలిజం మిగిలి ఉన్నా వెంటనే సుమోటోగా స్వీకరించి ,రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయమని పోలీసులకు ఆదేశించాలని కోరారు. పరిస్థితి చేయిదాటకముందే నివారించాలని విజ్ఞప్తి చేశారు. కేసు నమోదు చేయడంపై చట్టంలో ఎక్కడా ముఖ్యమంత్రికి మినహాయింపు ఇవ్వలేదని ప్రవీణ్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రిని అరెస్టు చేయాలంటే కేవలం అసెంబ్లీ స్పీకర్‌కు మాత్రమే సమాచారం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఇది రాజకీయ కక్షతో చేస్తున్న ఆరోపణ కానే కాదని స్పష్టం చేశారు. రక్తం చిందిస్తే వానలు బాగా వస్తాయి, పంటలు బాగా పండుతాయని ఏకంగా సీఎం సలహా ఇచ్చారని, ఎవరైనా ఆగంతకుడు పంట పొలాల్లో నిద్రిస్తున్న అమాయక రైతులను చంపి షాబాద్ రాజ్‌కు మార్‌లా వీడియోలు తీస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావుపై, మిగతా అగ్ర నాయకులపై ఆగంతుకులు దాడి చేస్తే పరిస్థితి ఏంటని అడిగారు. ముఖ్యమంత్రే బెల్ట్‌తో కొట్టమన్నారని చెప్పి భర్తలు తాగొచ్చి భార్యాపిల్లలను బెల్ట్‌లతో కొడితే, కింది ఉద్యోగులను పై అధికారులు బెల్ట్‌తో కొడితే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అగ్ర నాయకుల ద పెట్రోల్ పోసి, తాను కూడా పోసుకుంటానని గతంలో గజ్వేల్‌లో నిర్వహించిన ఓ బహిరంగ సభలో కార్యకర్తలను మైనంపల్లి హన్మంతరావు ప్రేరేపించారని ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ప్రహసనంగా మారిన సర్ ప్రక్రియ!



**ఆధార్ సక్రమంగానే ఉంటోంది. పాన్ కార్డు సక్రమంగానే ఉంటోంది. గ్యాస్ కనెక్షన్ కూడా పక్కాగా ఉంటోంది. బ్యాంక్ అకౌంట్ కూడా పక్కాగానే ఉంటోంది. ఇంటినంబర్లు, చెల్లింపులు ఇలా చెప్పకుంటూ పోతే అన్నీ పక్కాగా ఉంటున్నా..ఓటు మాత్రం పక్కాగా ఉండడం లేదు. ఎఐని అడిగితే ఎలా పక్కాగా చేయవచ్చో చెబుతుంది. ఆధునిక టెక్నాలజీ ఉపయోగిస్తే పక్కాగా ఓటరు కార్డు వస్తుంది. కానీ ఎన్నికల సంఘం, కేంద్రానికి ఇవేమీ పట్టడం లేదు. పర్మినెంట్ ఓటరు కార్డు నంబర్ ఉంటే ఓటు కోసం గందరగోళం పడాల్సిన అవసరం లేదు. ప్రజలు ఎవరికి వారు తమ ఓటును పక్కాగా ఉంచుకుంటారు. ఎవరైనా అడ్రస్ మారితే మార్చకుంటారు. ఆధార్ విషయంలో ఇదే జరుగుతోంది. కానీ ఘనత వహించిన ఎన్నికల సంఘం మాత్ర దీనిని ఓ మాయగా తయారు చేసింది. చదువుకున్న వారికి సైతం అర్థం కాని ప్రక్రియగా చేశారు. టెక్నాలజీ ఇంతగా పెరిగినా ఉపయోగించుకోవడంలో ఎన్నికల సంఘం పూర్తిగా విఫలం అయ్యిందని చెప్పాలి.**

తాజాగా కొనసాగుతున్న సర్ ప్రక్రియ ఓ ప్రహసనంగా మారంది. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా సాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సర్ పక్రియ తీరు క్షేత్రస్థాయిలో ఘోరంగా తయారైంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అందరికీ ఎన్యుమరేషన్ ఫామ్‌లు పంచేసి రికార్డు సృష్టించామని అధికారులు చెప్తున్న లెకలకు, క్షేత్రస్థాయిలో ఓటర్లు ఎదురొంటున్న వాస్తవ పరిస్థితులకు అస్సలు పొంతన కుదరడం లేదు. ఎన్యుమరేషన్ ఫామ్‌ల పంపిణీ దాదాపు వందశాతం పూర్తయినట్టు రికార్డుల్లో చూపిస్తున్న ప్రాంతాల్లో కూడా కనీసం బూత్ లెవల్ అధికారులు అంటే బీఎల్‌వోలు అడుగుపెట్టలేదని ఓటర్లు చెబుతున్నారు. కొందరైతే వారెలా ఉంటారో కూడా చూసి ఉండలేదంటున్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం సోమవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 99.98 శాతం మందికి ఎన్యుమరేషన్ ఫామ్‌ల పంపిణీ పూర్తయింది. 26 జిల్లాల్లో ఎన్యుమరేషన్ ఫామ్‌ల పంపిణీ వంద శాతం పూర్తి చేశామని అధికారులు కాగితాల్లో లెకలు చూపిస్తున్నారు. ఉన్నతాధికారుల సమీక్షల్లో శభాష్ అనిపించుకోవడానికి క్షేత్రస్థాయి సిబ్బంది చూపించిన ఈ అంకెల గారడీ ఇప్పుడు ఓటర్ల పాలిట శాపంగా మారింది. అధికారులు వంద శాతం పంపిణీ అని చెప్తుంటే.. నగర, పట్టణ ప్రాంతాల ఓటర్లు మాత్రం 'మా కాలనీ, మా ఇండ్లకు అసలు బీఎల్‌వోలు వచ్చిన దాఖలాలే లేవు. మాకు అందాల్సిన ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఎటు పోయాయని ప్రశ్నిస్తున్నారు. దీని బదులు ఏ మీసేవా సెంటర్‌లో పెట్టినా హాయిగా వెళ్లి సవరణలు చేసుకునే వారమని అంటున్నారు. ముఖ్యంగా హైదరాబాద్, దాని చుట్టుపకల ఉన్న గేటెడ్ కమ్యూనిటీలు, శివారు కాలనీల్లో చాలామందికి ఫామ్‌లు అందనే లేదు. అధికారులు ఇండ్ల వద్దకు వచ్చి వివరాలు సేకరించకుండానే, ఆఫీసుల్లో కూర్చొని ఫామ్‌ల పంపిణీ అయిపోయినట్టు టిక్ మార్కులు పెట్టేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిర్ణీత గడువులోగా పక్రియ పూర్తి చేయాలనే పైఅధికారుల ఒత్తిడికి భయపడి క్షేత్రస్థాయి సిబ్బంది తూతూమంత్రంగా పని కానిచ్చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

సర్ నిబంధనల ప్రకారం బీఎల్ఓలు మూడుసార్లు ఓటర్ల ఇళ్లకు వెళ్లాలన్న నియమం ఉన్నా కనీసం ఒక్కసారి కూడా క నిపించ కుండానే పోతున్నారు. నగరాలు, పట్టణాల్లో ని అనేక కాలనీల్లో బిఎల్‌వోలు సంద ర్శించిన ప్రాంతాలు వేళ్లపై లెక్కపెట్టవచ్చు. ఒక్కసారి కూడా రాని ప్రాంతాలు వందల్లో ఉంటాయి. అయినా అంతా సజావుగా సాగుతోందని ఎన్నికల కమిషన్ గొప్పగా చెప్పు కుంటోది. ప్రజలందరి చేతుల్లో మొబైల్ ఫోన్లు ఉండి, సామాజిక మాధ్యమం నిఘా విస్తృతంగా ఉన్న నేపథ్యంలో బీఎల్ఓలు ఒక్కచోటే కూర్చొని ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్న దృశ్యాలు వందలు కనపడుతున్నాయి. ఇపూర్తిచేసిన ఫారాలను కూడా ఓటర్లే మళ్లీ బీఎల్ఓల వద్దకు వెళ్లి సమర్పించుకునే పరిస్థితే చాలా చోట్ల ఉంది. సర్ పక్రియ దరిద్రంగా సాగుతోందనడానికి ఇంతకన్నా నిదర్శనం అవసరం లేదు. గతంలో బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ప్రజలు గగ్గోలు పెడుతుంటే ..ఇక్కడ ఉన్నవారికి అదో వింతగా అనిపించింది. కానీ ఇప్పుడు మనకు అనుభం కావడంతో అసలు ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రక్రియ ఇలాగే సాగితే తెలుగు రాష్ట్రాల్లో కనీసం 50 శాతం ఓట్లు గల్లంతు కావడం ఖాయం. ఆషామాషీగా ఒక వ్యక్తిని ఓటరుగా నమోదు చేయకూడదు. అలాగే తొలగించడం కూడా సరికాదు. ఆధార్ కార్డును ఓటరుగా గుర్తిం చేందుకు ఉపయోగ పడదని ఇప్పటికే ఇసి తేల్చి చెప్పింది. ఆధార్ కార్డు ప్రామాణికం కాదనే వాదన ఎంత లోపభూయిష్టమో అర్థం చేసుకోవాలి. నిజానికి ఓటు నమోదు, తొలగింపే ఓ ప్రహసనంగా మారడం విడ్డూరంగా ఉంది. పక్కాగా ఓటరు కార్డును త యారు చేయలేని దౌర్భాగ్యస్థితిలో ఎన్నికల సంఘం ఉంది. సరిహద్దులను దాటి దేశంలోకి అక్రమంగా ప్రవేశించినవాళ్లు ఆధార్ కార్డులు పొందివుంటే ..దానిని గుర్తించి ఏరివేయాలి.

ఓటరు జాబితాలోచనిపోయిన వారితో పాటు రెండుచోట్ల ఓట్లున్న వారి పేర్లు ఉన్నాయంటే అందుకు ఎన్నికల సంఘం సక్రమ నిర్వహా లోపమే కారణం. సరైన టెక్నాలజీని వాడడం లేదు. ఎన్నో ఐటి కంపెనీలు ఉన్నాయి. వారికి అప్పగిస్తే ఎలా ఓటు నమోదు చేయాలో, దానికి ఎలా పర్మినెంట్ నంబర్ ఉండాలో చెబుతారు. బిఎల్‌వోలు ఇంటింటికీ తిరగకుండా గ్రామస్థాయిలో పంచాయితీల సహకారం తీసుకోవాలి. పట్టణాల్లో వార్డుస్థాయి అధికారుల సహాయం తీసుకుంటే బాగుండేది. రకరకాల కారణాలతో కొరతలతో దాదాపు కోటిమంది 11 రకాల డాక్యుమెంట్లలో ఏదో ఒకదాన్ని సమర్పించి తమనితాము అసలైన ఓటర్లుగా నిరూపించుకోవాలి. ఈ తంతు మొత్తం తలనొప్పిగా ఉందే తప్ప సజావుగా ఓటను పదిలపర్చుకునేలా లేదు. ఇలాంటి తలనొప్పులను అధికారులు గుర్తించడం లేదు. అది ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం.

# సరిహద్దుల్లో అమెరికాన్ మాజీ సోల్జర్ అరెస్ట్

- అనుమానాస్పదంగా తచ్చాడుతుండగా పట్టివేత
- పొంతన లేని సమాధానాలు చెప్పడంపై అనుమానాలు



**న్యూఢిల్లీ, జూలై 14 :** భారత్-నేపాల్ సరిహద్దులో సశస్త్ర సీమా బల్ మరో అమెరికన్‌ను అదుపులోకి తీసుకుంది. అమెరికా డ్రోన్ నిపుణుడు మాథ్యూ వాన్‌డైక్‌ను ఇటీవల మణిపూర్‌లోభారత సైన్యం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న అమెరికా మాజీ సైనికుడిని ఎస్ఎస్‌బి అదుపులోకి తీసుకుంది. అతడిని కాలిఫోర్నియాకు చెందిన జోర్డాన్ బ్రౌన్‌గా గుర్తించారు. సరైన ప్రయాణ పత్రాలు లేకుండా నేపాల్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తుండగా అతడిని ఎస్ఎస్‌బి జవాన్ అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. జవాన్ నుంచి తప్పించుకొని పారిపోతుండగా.. స్థానికులు పట్టుకొని భద్రతా సిబ్బందికి అప్పగించారన్నారు. విచారణ సమయంలో బ్రౌన్ పొంతన లేని సమాధానాలు చెప్తున్నాడని అధికారులు తెలిపారు. బ్రౌన్ 2025 నవంబర్‌లో సముద్ర మార్గం ద్వారా భారత్‌లోకి ప్రవేశించి.. అప్పటి నుంచి గోవాలో నివసిస్తున్నట్లు గుర్తించామన్నారు. సరైన పత్రాలు లేకుండా భారత్‌లోకి ప్రవేశించినందుకు ఇమిగ్రేషన్ అధికారులు అతడిపై కేసు నమోదు చేశారు. విచారణలో అతడు బెంగళూరు, లఖ్‌నవూ, గోరఖ్‌పూర్‌లకు వెళ్లినట్లు తేలిందన్నారు. తాను కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో చదువుకున్నానని.. ఆరేళ్లపాటు అమెరికా సైన్యంలో పని చేశానని బ్రౌన్ వెల్లడించారు. రెండేళ్ల క్రితం సైన్యం నుంచి వైదొలిగానన్నారు. మూడేళ్ల క్రితం తాను ఇటలీ పర్యటనలో ఉన్న సమయంలో ఉత్తరాఖండ్‌కు చెందిన ఒక భారతీయ మహిళను కలిశానని.. 2024 అక్టోబర్‌లో ఆమెను వివాహం చేసుకున్నానని తెలిపారు. అనంతరం టూరిస్ట్ వీసాపై థాయ్‌లాండ్ వెళ్లానని.. అక్కడ పాస్-పోర్టు పోవడంతో తాను సముద్ర మార్గంలో భారత్‌కు వచ్చినట్లు వెల్లడించారు. గోవాలో పరిచయమైన ఓ నేపాల్ వ్యక్తిని కలవడానికి ఆ దేశానికి వెళ్తున్నట్లు పేర్కొన్నారు. పాస్‌పోర్ట్ గురించి ప్రశ్నించగా బెంగళూరులోని ఓ పరిచయస్థుడి వద్ద ఉందని చెప్పారు. కొన్నాళ్ల క్రితం కోల్‌కతాలో అరెస్టైన మాథ్యూ వాన్‌డైక్ బృందం ఐరోపా నుంచి తెచ్చిన డ్రోన్లను ఈశాన్య భారతం గుండా మయన్మార్‌లోని తిరుగుబాటుదారుల గ్రూపులకు అందించినట్లు సమాచారం. ఇలా డ్రోన్లను దొంగ రవాణా చేయడం, వాటి కూర్పు, మరమ్మతులు, ఎలక్ట్రానిక్ యుద్ధరీతులలో మయన్మార్ తిరుగుబాటుదారులకు శిక్షణ ఇవ్వడం వాన్‌డైక్ బృందం పని అని నాడు రష్యా వెల్లడించింది. విదేశీయులు మిజోరంలో ప్రయాణించాలంటే రక్షిత ప్రాంత పర్మిట్ (పీఏపీ) తప్పనిసరి. కానీ, నిందితులు అలాంటి అధికార అనుమతులు లేకుండానే ఈశాన్య భారతం నుంచి మయన్మార్‌లోకి ప్రవేశించారనేది ఆరోపణ. వాన్‌డైక్ అరెస్టు ఒక కొత్త ధోరణిని సూచిస్తోంది. విదేశీ కిరాయి సైనికులు భారత భూభాగం గుండా ఇతరులకు ఆయుధాలు, డ్రోన్ల బట్వాడాకు నడుంకట్టారు. వారు భారత్‌ను కీలకమైన రవాణా మార్గంగా వాడుకోవాలని చూస్తున్నారు. వాన్‌డైక్ 'సన్స్ ఆఫ్ లిబర్టీ ఇంటర్నేషనల్' అనే స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు. లిబియా అంతర్యుద్ధ సమయంలో గడాఫీకి వ్యతిరేకంగా పోరాడటం ద్వారా వార్తల్లోకి వచ్చాడు. మోటార్ సైకిల్‌పై ఉత్తర ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాల్లో పర్యటించాడు. సిరియా అంతర్యుద్ధంలోనూ పాల్గొన్నాడు. 2022 మార్చి నుంచి అతని సంస్థ ఉక్రెయిన్‌లో రష్యాకు వ్యతిరేకంగా పనిచేస్తోంది.

# ఎండల తీవ్రతకు పెరిగిన విద్యుత్ డిమాండ్

## హైదరాబాద్‌లోఉష్ణోగ్రతలతో ఉక్కిరిబిక్కిరి



**హైదరాబాద్, జూలై 14 :** ఎండల ప్రభావంతో గ్రేటర్ హైదరాబాద్‌లో విద్యుత్ డిమాండ్ భారీగా నమోదవుతోంది. అధిక ఉష్ణోగ్రతలతో ఏసీలు, కూలర్ల వాడకం పెరిగిందని విద్యుత్‌శాఖ అధికారులు చెబుతున్నారు. గతేడాది జూలై రెండు వారాల్లో రోజువారీ విద్యుత్ వినియోగం 61-71 మిలియన్ల యూనిట్ల ఉండగా, ఈ ఏడాది జూలై 11 తేది నాటికి 71-82 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదవు తోంది. నగరంలో సాధారణం కంటే 4-5 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాబోయే వారం రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో 2-3 డిగ్రీలు పెరిగే అవకాశాలుంటాయని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ జిల్లాలో సోమవారం గరిష్ఠంగా 36.7 డిగ్రీలు, కనిష్ఠం - 25.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో భానుడి భగ.. భగలకు నగరవాసులు అల్లాడిపోతున్నారు. వర్షాకాలం లోనూ వేసవి తరహాలో పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో నగరవాసులు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. జూన్ 1 నుంచి జూలై 13 వరకు హైదరాబాద్ జిల్లాలో సాధారణంగా 175 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 100.1 మిల్లిమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. ఇది సాధారణం కంటే 43 శాతం తక్కువని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రంగారెడ్డి జిల్లాలో సాధారణం కంటే 26 శాతం, మేడ్చల్- మల్కాజిగిరిలో 54 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 28 తక్కువ వర్షపాతం ఈ సీజన్‌లో నమోదైంది.మరో వారం రోజులు భారీ వర్ష సూచనలు కన్పించడం లేదని బేగంపేట సీనియర్ వాతావరణశాఖ అధికారి జీఎన్ఆర్ఎస్ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం సాధారణం కంటే 3-4 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నగరంలో నమోదవుతున్నాయి. మరో 2-3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది.

# పంజాబ్‌లో ప్రైవేట్ స్కూళ్లకు షాక్

## పెంచిన ఫీజులను వాపస్ చేయాలని సర్కార్ హుకుం

**చండీఘడ్, జూలై 14 :** పంజాబ్‌లోని ప్రైవేట్ స్కూళ్లకు అక్కడి ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. గత మూడేళ్లుగా రాష్ట్రంలో ఏటా 5 శాతానికి పైగా ఫీజులు పెంచిన ప్రైవేట్ పాఠశాలలు.. ఆ అదనపు మొత్తాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు తిరిగి చెల్లించాలని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు గత నాలుగేళ్ల ఫీజు రికార్డులను పది రోజుల్లోగా సమర్పించాలని ఆదేశించారు. ఆ సమాచారాన్ని విద్యాశాఖ పోర్టల్‌లో ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఫీజు చెల్లించలేదని మానసిక వేధింపుల కారణంగా ఇటీవల అమృత్‌సర్‌లో 17ఏళ్ల విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటనను భగవంత్‌మాన్ ప్రస్తావించారు. ఈ ఘటన తర్వాత, అధిక ఫీజుల పెంపుపై తల్లిదండ్రుల నుంచి అనేక ఫిర్యాదులు అందాయన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఆర్డినెన్స్‌ను కోర్టులో సవాలు చేసినా తాము చట్టపరంగా ముందుకు వెళ్తామని.. ఈ విషయంలో వెనుకడుగు వేసేదే లేదని స్పష్టం చేశారు. కొత్త ఆర్డినెన్స్ ప్రకారం.. ప్రైవేట్ పాఠశాలలు వార్షిక ఫీజులను 5శాతానికి మించి పెంచకూడదు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై రూ.50వేల నుంచి రూ.1 లక్షవరకు జరిమానా విధింపు, గుర్తింపు రద్దు వంటి చర్యలు తీసుకోనున్నారు. ఈ నిర్ణయం ద్వారా పంజాబ్‌లోని 32లక్షలకు పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రయోజనం పొందుతారని అంచనా.

# లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్‌కు నాన్‌బెయిలబుల్ వారెంట్

## పహల్గామ్ ఉగ్రదాడి కేసులో ఎన్ఐఏ విచారణ

**శ్రీనగర్, జూలై 14 :** జమ్మూకశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడి కేసులో లష్కరే తయ్యిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌పై స్పెషల్ ఎన్ఐఏ కోర్టు నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. జులై 8వ తేదీన కోర్టు హాఫీజ్ సయీద్‌పై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేయ గా.. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పహల్గాం దాడిపై విచారణ జరుపుతున్న నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) జులై 6న ఈ కేసుకు సంబంధించి స్పెషల్ ఎన్ఐఏ కోర్టులో అనుబంధ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ ఎల్ఈటీ అధినేత హాఫీజ్ సయీద్‌పై పలు అభి యోగాలతో ఈ అనుబంధ చార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. సయీద్‌పై ఉపా చట్టంతో పాటు భారతీయ న్యాయసంహితలోని పలు సెక్షన్ల కింద ఎన్ఐఏ కేసు నమోదు చేసింది. జులై 8వ తేదీన ఎన్ఐఏ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌ను కోర్టు పరిశీలించింది. ప్రాథమికంగా నిందితుడిపై మోపిన అభియోగాలకు తగిన ఆధారాలు ఉన్నాయని భావించి, కేసును విచారణకు స్వీకరిం చింది. నిందితుడిపై నాన్-బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేసిం ది. పాకిస్థాన్‌లో ఉన్న సయీద్ ఇండియాకు రాకపోయినప్పటికీ విచారణ కొనసాగనుంది. 2024లో అమల్లోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టం 'భారతీయ నాగరిక్ సురక్ష సంహిత- 2023'లోని సెక్షన్ 356 ప్రకారం.. నిందితుడు అందుబాటులో లేకపోయినా అతనిపై విచారణ జరిపి శిక్ష వేయవచ్చు. దీన్నే 'ట్రయల్ ఇన్ అబ్సెన్షియా' అంటారు.

# హార్మ్యూజ్‌లో ట్యాంకర్లపై ఇరాన్ దాడి

## భారతీయుడి మృతి



**న్యూఢిల్లీ :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి ప్రపంచ దేశాలను వణికిస్తున్నాయి. ఈ ఘర్షణలు తీవ్రరూపం దాల్చి మళ్లీ పూర్తిస్థాయి యుద్ధంగా మారుతుందా..? అనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే కొన్నిరోజులుగా అమెరికా-ఇరాన్ పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. తాజాగా రెండు యూఏఈ ట్యాంకర్లపై ఇరాన్ దాడి చేయడంతో భారత సిబ్బంది ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఒమన్ తీరం సమీపంలో జరిగిన ఈ దాడిలో మరో ఆరుగురు భారతీయులు, ఇద్దరు ఉక్రెయిన్ జాతీయులు కూడా గాయపడ్డారు. ఈ మేరకు యూఏఈ రక్షణశాఖ ప్రకటించింది. ఈ దాడిని యూఏఈ తీవ్రంగా ఖండించింది. ఇది అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనేనని ఆగ్రహం వ్యక్తంచేసింది. దీనికి ప్రతిస్పందించే హక్కు తమకు ఉందని హెచ్చరించింది. తమ సార్వభౌమత్వం, భద్రతను పరిరక్షించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకొంటామని తేల్చిచెప్పింది. ఎలాంటి ముప్పునైనా ఎదు-ర్కోవడానికి, ప్రాంతీయ స్థిరత్వాన్ని దెబ్బతీసే చర్యలకు తగినవిధంగా ప్రతిస్పందించేందుకు యూఏఈ పూర్తి సంసిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. హార్మ్యూజ్‌లో ప్రయాణిస్తున్న నౌకలపై కొన్నిరోజుల క్రితం ఇరాన్ దాడి చేయడంతో ఈ ఘర్షణలు మొదలయ్యాయి. దాంతో ఇరాన్‌లో అమెరికా దాడులు.. అందుకు ప్రతిగా గల్ఫ్‌లోని అగ్రరాజ్య సైనిక స్థావరాలను ఇరాన్ టార్గెట్ చేయడంతో హార్మ్యూజ్ జలసంధి మరోసారి ఘర్షణలకు కేంద్రబిందువైంది. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన సంచలనం సృష్టిస్తోంది. హార్మ్యూజ్‌లో ప్రయాణించే నౌకల నుంచి.. వాటిలోని సరకు విలువలో 20% టోల్ వసూలు చేస్తామని ప్రకటించారు. హార్మ్యూజ్ విషయంలో అమెరికా జోక్యాన్ని సహించబోమని, నౌకల రాకపోకలకు అంతరాయం కలిగిస్తే బలప్రయోగానికి దిగుతామని ఇరాన్ హెచ్చరించింది. సోమవారం రాత్రి ఇరాన్ లోని జస్క్, బుషెహర్, కొనారక్, అబు మూసా, బందర్ అబ్బాస్‌లోని లక్ష్యాలపై దాడులు చేశామని అమెరికా మిలిటరీ ప్రకటించింది. దీంతో వాణిజ్యనౌకలపై ఇరాన్ దాడులు చేసే సామర్థ్యం మరింత దెబ్బతిన్నదని వెల్లడించింది. బుషెహర్‌లో అణువిద్యుత్ కేంద్రం ఉంది. రష్యా సహకారంతో ఇది పనిచేస్తోంది. మరోవైపు, యూఏఈ ట్యాంకర్లపై చేసిన దాడులను ఇరాన్ ధ్రువీకరించింది. తమ హెచ్చరికలను పట్టించుకోకపోవడం వల్లే టార్గెట్ చేశామని వెల్లడించింది. అలాగే బహ్రెయిన్‌లోని యూఎస్ ఫిఫ్త్ ఫ్లీట్‌ను లక్ష్యంగా చేసుకున్నామని, ప్రతీకార చర్య కొనసాగుతోందని ప్రకటించింది.

# బద్రీనాథ్ ఆలయ విరాళాల లెక్కింపులో అక్రమాలు

## సస్పెండ్ అయిన అధికారి ప్రమోద్ నౌటియాల్ అరెస్ట్

**న్యూఢిల్లీ, జూలై 14 :** బద్రీనాథ్ ఆలయ విరాళాల లెక్కింపులో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో ఉత్తరాఖండ్ పోలీసులు బద్రీనాథ్ - కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ చైర్మన్ మాజీ వ్యక్తిగత సహాయకుడు , సస్పెండ్ అయిన అధికారి ప్రమోద్ నౌటియాల్‌ను అరెస్ట్ చేశారు. డెహ్రాడూన్‌లోని అతడి నివాసంలో చమోలి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణ నిమిత్తం అతడిని బద్రీనాథ్‌కు తరలించారు. నిందితుడిని కోర్టులో హాజరుపర్చి పోలీసు కస్టడీ కోరనున్నట్లు అధికారులు తెలిపారు. జులై 2వ తేదీన ఆలయ కానుకల లెక్కింపు సమయంలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు, ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు విచారణ ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీ పరిశీలనలో ప్రమోద్ నౌటియాల్ నగదు లెక్కింపు గది నుంచి తన వ్యక్తిగత కార్యాలయానికి పలుమార్లు వెళ్లినట్లు గుర్తించారు. ఈ కేసు విచారణలో రూ.500, రూ.100 నోట్ల కట్టలు, బంగారు, వెండి నాణెలు, శాలిగ్రామ శిలలను దాచిపెట్టినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. ఆలయ విరాళాల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను, పద్ధతులను పూర్తిగా ఉల్లంఘించినట్లు ఃఐ÷ఆ అంతర్గత నివేదికలో కూడా ప్రాథమికంగా పేర్కొంది. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ క్రమంలోనే గర్వాల్ డివిజనల్ కమిషనర్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసి పూర్తిస్థాయి దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా, కేదార్‌నాథ్ ఆలయ నిధుల వినియోగంలోనూ అక్రమాలు వెలుగుచూశాయి. వీఐపీల వసతి, భోజనాల పేరిట నిబంధనలకు విరుద్ధంగా నిధులు విడుదల చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ వ్యవహారంలో మాజీ మేనేజర్, ఇన్‌చార్జ్ అధికారి, మాజీ సీఈఓలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు తన సస్పెన్షన్, ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తూ ప్రమోద్ నౌటియాల్ ఉత్తరాఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ జులై 16వ తేదీన జరగనుంది.



# సౌదీలోని అభా విమానాశ్రయంపై హూతీల దాడి

## భగ్గుమన్న ఉద్రిక్తతలు

**సౌదీ :** అమెరికా - ఇరాన్ ఉద్రిక్తతలు సరిపోవన్నట్లు.. ఇప్పుడు సౌదీ అరేబియా-హూతీల మధ్య మరోసారి ఘ-ర్షణలు చెలరేగాయి. సౌదీలోని అభా అంతర్జాతీయ విమానాశ్రయంపై హూతీ తిరుగుబాటుదారులు క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డారు. ఇరాన్ నుంచి హూతీ ప్రతినిధుల బృందాన్ని తీసుకువస్తున్న విమానాన్ని అడ్డుకునేందుకు సోమవారం సౌదీ మద్దతున్న యెమెన్ ప్రభుత్వం సనా అంతర్జాతీయ విమానాశ్రయంలోని రన్‌వేపై బాంబు దాడి చేయడంతో ఈ ఘర్షణలు ప్రారంభమయ్యాయి. దాదాపు నాలుగేళ్లుగా సౌదీఅరేబియా, ఇరాన్ మద్దతు ఉన్న హూతీ మధ్య ఉన్న ప్రశాంతతకు ఈ దాడులతో బ్రేకులు పడినట్లయింది. 2022 నుంచి రెండువర్గాలు అనధికారిక కాల్పుల విరమణను పాటిస్తున్నాయి. సౌదీ అరేబియా, యెమెన్‌లో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రభుత్వం మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అదే సమయంలో ఉత్తర యెమన్‌ను హూతీ రెబెల్స్ నియంత్రిస్తున్నారు. ఈ గ్రూప్‌నకు ఇరాన్ మద్దతు ఉంది. సనా విమానాశ్రయంపై దాడి వెనక సౌదీ అరేబియా ఉందని ఆరోపించిన హూతీలు.. వాటికి బదులుతీర్చుకుంటామని ప్రకటించారు. అన్నట్టే దాడులు చేశారు. తాము ఆ క్షిపణులను అడ్డుకున్నామని సౌదీ వెల్లడించింది. అయితే వాటిలో కొన్ని అభా ఎయిర్‌పోర్ట్‌పై పడటంతో మంటలు చెలరేగిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





# నారాయణ స్కూల్‌లో ప్రజాస్వామ్య స్ఫూర్తితో క్యాబినెట్ ఎన్నికలు

### విద్యార్థుల్లో నాయకత్వం పెంచే లక్ష్యం

**శేరిలింగంపల్లి,రాజముద్ర న్యూస్ :** విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించేందుకు నారాయణ స్కూల్స్ ఎల్.పి. బ్రాంచ్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి స్కూల్ క్యాబినెట్ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో ఎన్నికలు ఉత్సాహంగా జరిగాయి. అభ్యర్థులు తమ అభిప్రాయాలు వినిపించగా, విద్యార్థులు క్రమశిక్షణతో ఓటు వేసి ప్రతినిధులను ఎన్నుకున్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు చేసి విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ, "నేటి విద్యార్థులే రేపటి నాయకులు. వారిలో బాధ్యత, సేవాభావం, క్రమశిక్షణ పెంపొందించడమే ఈ ఎన్నికల ఉద్దేశం" అని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠ్యాంశాలతో పాటు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. విజేతలు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

### కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ ను వేగవంతం చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. మంగళవారం పరిగి నియోజకవర్గం చౌడాపూర్ మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తపల్లిలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల, మరికల్ గ్రామంలో ఆయిల్ ఫామ్ పంట సాగును జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ఆకస్మిక పర్యటన గావించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునే విధంగా బిఎల్ఓ లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి తీసుకునే క్రమంలో ఫారాలు పూరించడంలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాల్సిన బాధ్యత బిఎల్ఓ లపై ఉందని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని అదేవిధంగా మందులు ఎప్పుడూ అందుబాటులో ఉంచాలని కలెక్టర్ వైద్యాధికారి సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తపల్లిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల విద్యా బోధనను పరిశీలించారు. విద్యార్థుల పడక గదులను, టాయిలెట్లు, మధ్యాహ్న భోజన వంటకాలను కలెక్టర్ పరిశీలించారు. నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సిబ్బందికి సూచించారు. విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. మరికల్ గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగును పరిశీలించారు. ఆయిల్ ఫామ్ సాగు అధిక లాభాలు ఉంటాయని, ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు పెద్ద మొత్తంలో సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. కలెక్టర్ తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, జెడ్పి సీఈఓ సుదీర్, డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్ లు ఉన్నారు.

# ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ ఏమైంది?

- 1191 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేయని అధికారులు
- ప్రభుత్వ భూమిలో ఇండ్లు, సీసీ రోడ్లు.. రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయి?
- నిర్లక్ష్యం చేస్తే నిరాహారదీక్ష తప్పదు : స్థానికులు విలేకరులు



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** నేలకొండపల్లి మండలంలోని 1191 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి అక్రమ ఆక్రమణల వ్యవహారం రోజురోజుకు ముదురుతోంది. ప్రజావాణిలో ఫిర్యాదు చేసి 20 రోజులు గడుస్తున్నా అధికారులు మాత్రం కనీస విచారణ కూడా చేయకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.ఆర్టిఐ ద్వారా నేలకొండపల్లి ఎం ఆర్ ఓ కార్యాలయం ఇచ్చిన సమాచారం ప్రకారం 1191 సర్వే నెంబర్ భూమి పూర్తిగా ప్రభుత్వ భూమి గా తేలింది. కానీ ఆ భూమిలో ప్రస్తుతం భారీ స్థాయిలోఅక్రమ నిర్మాణాలు, సీసీ రోడ్లు వెలిశాయి. ఈ విషయాన్ని గతంలో జరిగిన ప్రజావాణి లో స్థానికులు ఫిర్యాదు చేశారు. "ప్రభుత్వ భూమిపై విచారణ జరిపి, ఆక్రమణలను తొలగించి ఇల్లు లేని విలేకరులకు కేటాయించాలి" అని కోరారు. కానీ ఇంతవరకు రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

స్థానికులు మాట్లాడుతూ "ప్రభుత్వ భూమి అని తెలిసినా అధికారులు స్వాధీనం చేసుకోవడానికి ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఇలాఖాలోనే ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ప్రభుత్వ భూములు అక్రమార్కుల పాలవుతాయనేది స్పష్టమవుతోంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా ప్రభుత్వ భూమిలో ఇండ్లు ఎలా రిజిస్టర్ అయ్యాయి? వాటికి ఇంటి నెంబర్లు ఎవరు ఇచ్చారు? అని వారు ప్రశ్నిస్తున్నారు. అధికారులు-ఆక్రమణదారుల మధ్య ఏదైనా అవినీతి ఒప్పందం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**నిరాహారదీక్షకు సిద్ధం**

"తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి 1191 సర్వే నెంబర్ భూమిపై పూర్తిస్థాయి విచారణ జరిపి, ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి. లేకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష చేస్తామని" స్థానికులు హెచ్చరించారు.ప్రభుత్వ భూముల పరిరక్షణపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్రమాలు జరుగుతున్నాయనేది ఈ ఘటనతో స్పష్టమవుతోంది.జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ, ఎం ఆర్ ఓ లు వెంటనే స్పందించి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు

# ఇండ్ల నిర్మాణంలో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

### సిపిఎం డిమాండ్



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** సోమవారం సిపిఎం పార్టీ తరపున వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మునిసిపల్ పరిధిలో రామయ్యగూడ రాజీవ్ గృహకల్పలో 40, 60 గజాలలో అక్రమార్కులు ఇండ్లు నిర్మిస్తున్న విధానం పై చర్యలు తీసుకోవాలని వికారాబాద్ మండల తహసిల్దార్ కు మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మైపాల్ మాట్లాడుతూ వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 290, 291, 292లో,190, 121లో, బిళ్ళ దళాలలో సర్టిఫికెట్ ఇచిన వారికి పొజిషన్ ఇవ్వాలి. రామాయగూడ లో ప్రభుత్వ భూమిలో 40 నుండి 60 గజాల స్థలం ప్రభుత్వం 2007 సంవత్సరంలో పేదలకు పట్టాలు ఇచ్చింది. ఈ భూమిపై కోర్టులో కేసు కొనసాగుతుంది 30 మంది కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. కోర్టులో కేసు ఉండంగా అక్రమంగా ఇండ్ల నిర్మాణాలు రాత్రి రాత్రికె నిర్మాణాపనులు కొనసాగుతున్నాయి. మున్సిపల్ పరిధిలో ఉన్న అధికారులు మండల రెవెన్యూ అధికారులు సర్టిఫికెట్స్ పరిశీలించకుండా అనుమతులు ఇస్తున్నారని తెలిపారు. నిజమైన లబ్ధిదారులను ప్రభుత్వం గుర్తించి వారి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేసి వారికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్టిఫికెట్లు ఫైలు ఆఫీసులో లేవని ఆరోపించారు. ఆఫీసులలో ఎక్కడ ఉన్నా వెతికి తీయాలని కోరారు. సర్వేనెంబర్ 190, 121, 290, 291, 292లో బిళ్ళ దాఖలలో సర్టిఫికెట్స్ ఇచ్చిన పేదలకు పొజిషన్ వెంటనే ఇవ్వాలి. లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కబ్జాలు చేసి పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్, నాయకులు శ్రీను, సతీష్, శ్రీనివాస్, రమేష్, ఎండి హజారుఖాన్, ఎండి నజీర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీరోలు పల్లె దవాఖానలో వై ఆర్ జీ కేర్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** తిరుమలాయపాలెం మండలం లో ని బీరోలు పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వై ఆర్ జీ కేర్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి వైద్య సేవలను వినియోగించుకున్నారు.శిబిరంలో బీపీ, షుగర్, హెచ్‌బీ, హెచ్ఐవీతో పాటు ఇతర అవసరమైన రక్త పరీక్షలను నిర్వహించి, ప్రజలకు వైద్య సలహాలు అందించారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగ ఉండాలి....ముఖ్యంగా వర్షాకాలమ్ లో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూఇంటి శుభ్రతలు పాటిస్తూ జ్వరాలు, డెంగీ,మలేరియా వైరల్ ఇన్ఫెక్షన్ల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనిఅవసరం ఐతే ప్రభుత్వవైద్యులుసలహాలు సూచనలు పాటించాలని సూచించారు. హెచ్ఐవి బాధితులను ఆదరించండి...హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి చిన్నచూపు తగల తగదని వారిని మానవీయ కోణంలో ఆదరించాలని ప్రతి ఒక్కరూ హెచ్ఐవి వ్యాధి పట్ల అప్రమత్తత గా ఉండాలని హెచ్ఐవి ని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఏఆర్టీ (ART) మందులను క్రమం తప్పకుండా వినియోగించడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చని వివరించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఆసరా పించన్ వంటి సౌకర్యాలపై అవగాహన కల్పించి, అర్హులైన వారు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పల్లె దవఖానలను ఆదరించండి.....ఈ సందర్భంగా వై ఆర్ జి కె వైద్యులు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ముందుచూపుతో పల్లె దవాఖానాలు ఏర్పాటుచేసి ప్రజలకు మెరుగైనవైద్య సేవలు అందించాలని తపనతో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్లె దవఖానాలు ఏర్పాటు చేసిందని తద్వారా ప్రజలు గ్రామాల వారీగా ఈ పల్లెదవ ఖానాలను వినియోగించుకుని కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఇప్పుడు పల్లెదవ ఖానాల ద్వారా వైద్యం అందుతుందని ప్రైవేట్ హాస్పిటల్లోకి వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకోకుండా ప్రభుత్వ పల్లెదవ ఖానాల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తృతంగా నిర్వహించడం అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు వైద్య బృందానికి, వైఆర్‌జీ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై ఆర్ జి కే సంస్థ సూపర్వైజర్లు కర్లకుంట నరేష్, లింకు వర్కర్స్ ఉషారాణి, బిందు, ఏఎన్ఎం పద్మ, ఆశా వర్కర్ ఊర్మిళ, లక్ష్మి, నాగలక్ష్మి, సరిత, రేణుక, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన కాలభైరవ స్వామి ఆలయం



**రామారెడ్డి, రాజముద్ర న్యూస్:** రామారెడ్డి మండలం ఇస్సన్నపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో అమావాస్య, మంగళవారం, ఒకేరోజు రావడంతో భక్తులతో ఆలయం కిటకిటలాడింది, ఈ సందర్భంగా టీపీసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు, ఆలయ అర్చకులు వేదమంత్రాలతో పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఉదయం నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు, పూజలు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు, పోలీసు బందోబస్తు ఎస్సై మురళి ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు, ఆలయ చైర్మన్ చింతల శంకర్, పూజారులు శ్రీనివాస్ శర్మ, వంశి శర్మ, అసిస్టెంట్ ఈవో లక్ష్మణ్, నాగరాజు, ఆలయ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏబీవీపీ బంద్ విజయవంతం




**రాజముద్ర న్యూస్, బెజ్జూర్:** విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం బెజ్జూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన బంద్ విజయవంతమైందని ఆ సంఘం నాయకులు తెలిపారు. బంద్లో ఏబీవీపీ కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళాశాల తరగతులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో నినాదాలు చేస్తూ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. అనంతరం ఏబీవీపీ మండల కన్వీనర్ అంజన్న మాట్లాడుతూ విద్యారంగంలో పెండింగ్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కళాశాలలో మౌలిక సదుపాయాల కొరత, స్కాలర్షిప్ల మంజూరులో జాప్యం, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల లేమి వంటి సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం ఏబీవీపీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం బాధ్యతాయుతంగా స్పందించి విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

# అక్రమంగా నిల్వ చేసిన 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం



**రాజముద్ర న్యూస్ , తాండూర్:** తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిష్టంపేట గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తాండూర్ ఎస్సై కె.ప్రసాద్రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. తంగళ్లపల్లికి చెందిన గోవిందుల శ్రీనివాస్ ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని లబ్ధిదారుల నుంచి సేకరించి ఓ ఇంట్లో నిల్వ ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో వెంటనే పోలీసు సిబ్బందితో కలిసి దాడి నిర్వహించి తనిఖీలు చేపట్టగా, అక్కడ 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించారు. అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేయడం, విక్రయించడం, అక్రమంగా నిల్వ చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. ఎవరైనా రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేస్తున్నా, విక్రయిస్తున్నా, నిల్వ ఉంచుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని వివరించారు.

# సీఎంపై కాగజ్నగర్ పోలీసులకు బీఆర్ఎస్ ఫిర్యాదు



**రాజముద్ర న్యూస్ , కాగజ్నగర్:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకులు, రైతులను ఉద్దేశించిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం కాగజ్నగర్ పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు కాగజ్నగర్ టౌన్ బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్కు చేరుకుని ముఖ్యమంత్రిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఈనెల 11న హైదరాబాద్లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలు ప్రతిపక్ష నాయకులు, రైతుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. ఆ వ్యాఖ్యలు హింసను, ఆత్మహత్యలను ప్రేరేపించేలా ఉన్నాయని, వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ద్వేషపూరిత ప్రసంగాలపై సుప్రీం కోర్టు జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష నాయకులు, వారి కుటుంబ సభ్యులు, రైతుల భద్రత దృష్ట్యా అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని నాయకులు పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోలేం వెంకటేష్, కౌన్సిలర్ పోచం, మాజీ కౌన్సిలర్ నక్క మనోహర్, శోభన్, రేణుగుంట్ల శ్రీనివాస్, నరేందర్, నజీమ్, తన్నీరు పోచం, సోషల్ మీడియా ఇన్చార్జి సాయికృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారమే పోడు భూముల సమస్యల పరిష్కారం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**రాజముద్ర న్యూస్ , మంచిర్యాల:** ప్రభుత్వ నిబంధనలు, అటవీ హక్కుల చట్టం ప్రకారమే పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లాలోని కోటపల్లి మండలం ఎడగట్ట గ్రామంలో నిబంధనలను అతిక్రమించి సాగు చేస్తున్న అటవీ భూములను జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, కోటపల్లి సీఐ కృష్ణ, అటవీ డివిజనల్ అధికారి సర్వేశ్వర్తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం ప్రకారం 2005కు ముందు నుంచి సాగులో ఉండి అర్హత పొందిన గిరిజన రైతులకు మాత్రమే పట్టాలు మంజూరు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే చట్టంలో నిర్దేశించిన అర్హతలు పూర్తిచేసిన గిరిజనేతరులకు మాత్రమే వర్తిస్తుందని చెప్పారు. 2005 తర్వాత కొత్తగా అటవీ భూములను ఆక్రమించి సాగు చేస్తున్న వారు చట్ట పరిధిలోకి రారని స్పష్టం చేశారు. అనర్హులు అటవీ భూములను కొత్తగా సాగు చేయకుండా స్థానికులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోడు భూములకు సంబంధించిన మ్యాప్ చెన్నూర్ అటవీ రేంజ్ కార్యాలయంలో అందుబాటులో ఉందని, సందేహాలు ఉన్న రైతులు, ప్రజలు అక్కడ పరిశీలించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టం ముందు బెదిరింపులు చెల్లవు... విద్యాశాఖ ఇక మౌనం వీడాలి!




**రామంతపూర్, జులై 15,( రాజ ముద్ర న్యూస్):** ప్రైవేటు విద్యాసంస్థలు నేడు విద్య అందించడానికంటే అనవసర ఒత్తిళ్లు, బెదిరింపులు, అక్రమ జోక్యాలను ఎదుర్కోవడానికే ఎక్కువ సమయం వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందనే ఆందోళన వ్యక్తమవుతోంది. కొందరు తమను మీడియా ప్రతినిధులమని, సామాజిక కార్యకర్తలమని, వివిధ సంఘాల నాయకులమని చెప్పుకుంటూ అధికారులను ప్రభావితం చేయడం, ప్రైవేటు పాఠశాలలపై ఒత్తిడి తీసుకురావడం, చట్టపరమైన ఆధారం లేని సమాచారాన్ని డిమాండ్ చేయడం వంటి ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి. నిజమైన జర్నలిజాన్ని, ప్రజా ఉద్యమాలను ఎవరూ ప్రశ్నించడం లేదు. కానీ మీడియా పేరు చెప్పుకొని బెదిరింపులు, బ్లాక్మెయిల్, అక్రమ ఒత్తిళ్లు తెచ్చేవారిని అసలు మీడియాతో కలపకూడదు. అలాగే నిజమైన ప్రజా సంఘాలు సమాజ ప్రయోజనాల కోసం పనిచేస్తాయి. కానీ సంఘాల పేరును అడ్డం పెట్టుకుని వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికారులను, విద్యాసంస్థలను వేధించే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే... కొందరు అధికారులు కూడా ఇటువంటి ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చట్టం అనుమతించని సమాచారాన్ని ఇవ్వడం, కేవలం ఫిర్యాదు వచ్చిందనే కారణంతో పాఠశాలలను నేరస్థుల్లా చూడడం, విచారణ పూర్తికాక ముందే వేధింపులకు గురిచేయడం పరిపాలనా వైఫల్యమే కాదు, చట్ట పాలనను బలహీనపరచే చర్య.

**విద్యాశాఖ అధికారులకు ఒక స్పష్టమైన సందేశం అవసరం**

ఏ ఫిర్యాదైనా చట్టబద్ధంగా పరిశీలించండి. కానీ బెదిరింపులకు భయపడి నిర్ణయాలు తీసుకోవద్దు. చట్టం ప్రకారం ఇవ్వకూడని సమాచారాన్ని ఎవరికీ ఇవ్వవద్దు. ప్రతి ఫిర్యాదుకు ఆధారాలు అడగండి. ప్రతి చర్యను నిబంధనల ప్రకారమే చేపట్టండి. చట్టమే మీకు రక్షణ. అదే సమయంలో ప్రైవేటు పాఠశాలల్లో నిజంగా అక్రమాలు జరిగితే వాటిపై కూడా కఠిన చర్యలు తప్పనిసరి. కానీ ఆధారాలు లేకుండా, వ్యక్తిగత కక్షలు లేదా ఒత్తిళ్లతో విద్యాసంస్థలను లక్ష్యంగా చేసుకోవడం కూడా అంతే తప్పు. ప్రభుత్వం వెంటనే జిల్లా స్థాయిలో అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి. తప్పుడు ఫిర్యాదులు, బెదిరింపులు, బ్లాక్మెయిల్ ప్రయత్నాలు, అధికారులపై అక్రమ ఒత్తిళ్లు చేసే వారెవరైనా ఉంటే వారి హోదా, సంఘం, మీడియా అనే తేడా లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. విద్యా వ్యవస్థను భయపెట్టే అరాచక శక్తులకు కాదు... రాజ్యాంగం, చట్టం, న్యాయమే పాలకులు కావాలి. అధికారులు ఒత్తిళ్లకు కాదు, చట్టానికి మాత్రమే విధేయులై పనిచేసినప్పుడే విద్యాశాఖపై ప్రజల విశ్వాసం నిలబడుతుంది. విద్యాశాఖ ఇక మౌనం వీడి, నిజాయితీగా పనిచేసే అధికారులకు అండగా నిలిచి, అక్రమ ఒత్తిళ్లకు చెక్ పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది.

# ఊరు విడిచిన నంబూరి వెంకటేశ్వరరావు

**శోకంలో మునిగిన చెన్నారం.. కన్నీటి వీడ్కోలు పలికిన గ్రామం**



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** నేలకొండపల్లి:రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి 23 రోజులుగా మృత్యువుతో పోరాడిన నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన నంబూరి వెంకటేశ్వరావు(55) శనివారం తుది శ్వాస విడిచారు. యువకుడి అకాల మరణంతో గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది.గత నెలలో వెంకటేశ్వరావు ఖమ్మం నుండి స్వగ్రామానికి బైక్ పై వస్తుండగా ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు వద్ద బైక్ ప్రమాదానికి గురయ్యారు. తీవ్ర గాయాలతో ఆయనను స్థానికులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ వెంటిలేటర్ పై 23 రోజులుగా చికిత్స పొందుతూ లక్షల రూపాయలు ఖర్చు చేసినా ఫలితం లేకపోయింది. సోమావారం చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. వెంకటేశ్వరరావుకు భార్య, కుమారుడు కూతురు ఉన్నారు. కుటుంబ పోషణ భారం మొత్తం ఆయనపైనే ఉండేది. సంపాదనాపరుడు ఇలా అకస్మాత్తుగా మరణించడంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది.



**కన్నీటితో సాగనంపిన గ్రామం**

ఆయన మృతదేహం చెన్నరం చేరగానే గ్రామం మొత్తం కన్నీటి సంద్రమైంది. యువకులు, మిత్రులు, బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు. "మంచి మనసు, అందరితో కలివిడిగా ఉండే వెంకటేశ్వరరావును కోల్పోయాము" అంటూ గ్రామస్తులు రోదించారు.ప్రమాదం జరిగినప్పటి నుండి ఊరంతా ఆయన కోలుకోవాలని ప్రార్థనలు చేశారు. కానీ విధి బలీయమైంది. ఒక మంచి స్నేహితుడిని, ఒక బాధ్యత గల కొడుకును, తండ్రిని కోల్పోయిన బాధను చెన్నారం గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు.

# నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

- నేడు సిపిఎం ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద జరిగే మహా ధర్నాన్ని జయప్రదం చేయండి
- సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్




**ఖమ్మం రాజముద్ర న్యూస్:** నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ జూలై 15న సిపిఎం ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నాలు జయప్రదం చేయలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ తెలిపారు మంగళవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశం వశపొంగు వీరన్న అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పాల్గొని ప్రసంగించారు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం ఒక రాకముందు నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారులకు వచ్చిన ప్రభుత్వం ఇంతవరకు నిరుద్యోగుల సమస్యలు పట్టించుకోవటం లేదని వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులు భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్రంలో ఉద్యోగుల కోసం యువతీ యువకులు కోచింగ్ సెంటర్ల వద్ద కష్టపడి కోచింగ్ తీసుకున్న ఎగ్జామ్ దగ్గరికి వెళ్లేసరికి పేపరు లీకేజీల ద్వారా లక్షలాదిమంది విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుందని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఖాళీగా ఉన్నావ్ ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు అట్లాగే మండలంలో భక్తురాందాస్ ప్రాజెక్టు ద్వారా ఈ సీజన్ కు వెంటనే చెరువులు నింపాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ డి బసీరుద్దీన్ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను జిల్లా కమిటీ సభ్యులు గొడవర్తి నాగేశ్వరావు బిక్కసాని గంగాధర్ రావు తుళ్లూరి నాగేశ్వరరావు వేగనాటి మంగతాయారు కొత్తపల్లి వెంకన్న పద్మనాభల సుధాకర్ రావు అంగిరేకుల నరసయ్య కోడి లింగయ్య బండారి సైదులు కొలిచలం స్వామి షేక్ పత్తి అహ్మద్ నెరుసుల వెంకటేష్ గుండమల్ల ఉపేందర్ దొడ్డ లింగస్వామి కొమ్ము వెంకన్న పుట్టల గురవయ్య మేఘనాటి వెంకటరావు దొండేటి నిర్మలావు దాసరి మహేందర్ పోట్ల వాసయ్య కొమ్ము నాగేశ్వరావు పల్లి రమేష్ గౌరవ కార్యదర్శి వచ్చింది రావుల విజయపాల్ రెడ్డి సోమనపల్లి అంజి అల్లి యశోద పాల్గొన్నారు

# విద్యార్థులు సైన్స్‌పై పరిశోధనా దృక్పథం పెంపొందించుకోవాలి..





**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**రామారెడ్డి, రాజముద్ర న్యూస్:** విద్యార్థులు సైన్స్‌పై అవగాహనతో పాటు పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు.మంగళవారం రామారెడ్డి మండలంలోని ఉప్పల్‌వాయి గ్రామంలో పర్యటించిన కలెక్టర్, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్లు: గ్రామానికి మంజూరైన 25 ఇందిరమ్మ ఇండ్లలో 10 ఇళ్ల నిర్మాణం పూర్తై లబ్ధిదారులు గృహప్రవేశం చేశారు. మిగిలిన 15 ఇళ్లు రూఫ్ లెవెల్‌లో ఉన్నాయని అధికారులు వివరించారు. నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ సుమారు 80% పని పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను మరో రెండు నుంచి మూడు రోజుల్లో పూర్తి చేస్తామని మండల తహసీల్దార్ ఉమామలత తెలిపారు.పాఠశాల తనిఖీ – శాస్త్రీయ దృక్పథం ప్రోత్సాహం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన బోధనపై ఉపాధ్యాయులను అభినందించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ల్యాబ్ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు. పక్షుల పరిశీలన: పాఠశాల పరిసరాలకు వచ్చే పక్షుల రాకపోకలు, వాటి ప్రవర్తన, సంఖ్య, జీవన విధానంపై విద్యార్థులు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో 20 రోజులపాటు పరిశీలన నిర్వహించి నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఇలాంటి పరిశోధనాత్మక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం, పరిశీలనా నైపుణ్యం పెంపొందుతుందని కలెక్టర్ అన్నారు.జిల్లాలోని 41 అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఉన్న పాఠశాలలన్నీ ఈ కార్యక్రమాన్ని ఒక సవాల్‌గా స్వీకరించి అమలు చేయాలని ఆయన ఆదేశించారు. పాల్గొన్న అధికారులు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, పీడీ హౌసింగ్ విజయ్‌పాల్ రెడ్డి, మండల తహసీల్దార్ ఉమామలత, ఎంపీడీవో నాగేశ్వర్, ఎంపీ ఓ తిరుపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ శివారాణి రాజేందర్, ఉప సర్పంచ్ పర్వారెడ్డి, పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి అరుణ్, సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.


# యువ ఫుట్‌బాల్ మ్యాచ్‌ల్లో భారత క్లబ్‌లు అద్భుత ప్రదర్శన





## పంజాబ్ ఎఫ్‌సీకి 5-0 భారీ విజయం

జపాన్‌లో జరుగుతున్న యువ ఫుట్‌బాల్ మ్యాచ్‌లలో భారత అభివృద్ధి జట్లు (డెవలప్‌మెంట్ స్క్వాడ్స్) ఆకట్టుకునే ప్రదర్శన కనబర్చాయి. జూలై 14, 2027న కురాటే (జపాన్) వేదికగా జరిగిన పోటీల్లో భారత క్లబ్‌లు జపాన్ జే-లీగ్‌కు చెందిన జట్లతో తలపడగా, రెండు జట్లు విజయాలు నమోదు చేయగా, మరో జట్టు తృటిలో ఓటమి చవిచూసింది. రోజంతా జరిగిన మ్యాచ్‌ల్లో అత్యంత ఏకపక్ష విజయాన్ని పంజాబ్ ఎఫ్‌సీ నమోదు చేసింది. అవిస్పా ఫుకుఓకాపై 5-0 తేడాతో ఘన విజయం సాధించి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. మ్యాచ్ ప్రారంభమైన మూడు నిమిషాల్లోనే సింగమయుమ్ షామి తొలి గోల్ నమోదు చేయగా, 28వ నిమిషంలో మరోసారి గోల్ చేసి జట్టుకు బలమైన ఆధిక్యం అందించాడు. తొలి అర్ధభాగం ముగిసే సమయానికి 42వ నిమిషంలో ఒమాంగ్ డోడుమ్ మరో గోల్ సాధించాడు. రెండో అర్ధభాగంలో 55వ నిమిషంలో నగారిన్ షైజా స్కోరు పెంచగా, ఇంజరీ టైమ్ (90o2)లో విశాల్ యాదవ్ ఐదో గోల్ చేసి పంజాబ్ ఎఫ్‌సీ విజయాన్ని మరింత ఘనంగా నిలిపాడు. మరో ఆసక్తికర మ్యాచ్‌లో బెంగళూరు ఎఫ్‌సీ 3-2 తేడాతో గిరావాంజ్ కిటాక్యూషుపై విజయం సాధించింది. తొలి అర్ధభాగంలో 40వ నిమిషంలో ర్యునోసుకే ఇమై గోల్ చేయడంతో జపాన్ జట్టు ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే రెండో అర్ధభాగంలో బెంగళూరు ఎఫ్‌సీ అద్భుతంగా పుంజుకుంది. 61వ నిమిషంలో రక్షిత్ రక్షిత్ ప్రియా అనిల్ సమం చేసే గోల్ నమోదు చేశాడు. ఒక స్వీయ గోల్ కారణంగా మ్యాచ్ ఉత్కంఠభరితంగా మారినప్పటికీ, 75వ నిమిషంలో సెర్టో వోర్నిలెన్ కోమ్ కీలక గోల్ సాధించాడు. చివరి నిమిషాల్లో జట్టు సమిష్టి రక్షణ ఆకట్టుకోగా, 90వ నిమిషంలో ఎండీ అర్బాష్ గోల్ చేసినప్పటికీ బెంగళూరు ఎఫ్‌సీ విజయాన్ని కాపాడుకుంది. మరో మ్యాచ్‌లో ఎఫ్‌సీ గోవా జపాన్‌కు చెందిన సాగన్ టోసుతో హోరాహోరీగా పోరాడినా 1-0 తేడాతో ఓటమి పాలైంది. మ్యాచ్ ఆరో నిమిషంలోనే జెన్‌ర్యూ ఓనో చేసిన గోల్ ఆతిథ్య జట్టుకు విజయాన్ని అందించింది. ఆ తర్వాత ఎక్కువసేపు బంతిపై ఆధిపత్యం ప్రదర్శించిన గోవా, రెండో అర్ధభాగంలో పలు అవకాశాలు సృష్టించినా వాటిని గోల్స్‌గా మలచలేకపోయింది. జపాన్ జట్టు క్రమశిక్షణతో కూడిన రక్షణను ఛేదించడంలో విఫలమవడంతో గోవా ఖాళీ చేతులతో మ్యాచ్ ముగించింది.

# మళ్లీ గంభీర్-కోహ్లి డిష్యూం డిష్యూం?




టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి మధ్య మళ్లీ విభేదాలు తలెత్తాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ప్రారంభానికి ముందు ఈ ఇద్దరు మాట్లాడుకోవడం లేదనే వార్తలు అభిమానులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. బర్మింగ్‌హామ్ వేదికగా జరిగే తొలి వన్డేలో ఆతిథ్య ఇంగ్లండ్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్ కోసం భారత ఆటగాళ్లు బాగా సన్నదమయ్యారు. నెట్స్‌లో గంటల తరబడి చెమటోడ్చారు. అయితే ప్రాక్టీస్ సెషన్స్‌లో కోహ్లి, గంభీర్ ఒక్కసారి కూడా మాట్లాడుకోలేదనే పోస్టులు సోషల్ మీడియా వేదికగా హల్‌ఛల్ చేస్తున్నాయి. విరాట్ కోహ్లి నెట్ ప్రాక్టీస్ సెషన్‌ను ప్రత్యేకంగా గమనించిన గంభీర్.. అతనితో నేరుగా మాట్లాడకుండా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్‌కు చెప్పి మరీ మాట్లాడించడం ప్రశ్నార్థకంగా మారింది. ఇందుకు సంబంధించిన వీడియో కూడా నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియోలో అనవసర షాట్స్ ఆడబోయిన కోహ్లి పలుమార్లు క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ప్రాక్టీస్ సెషన్ ముగిసిన తర్వాత కోహ్లితో గంభీర్ నేరుగా మాట్లాడకుండా బ్యాటింగ్ కోచ్‌తో మాట్లాడించడం ఈ విభేదాల వార్తలకు బలం చేకూరుస్తోంది. ప్రాక్టీస్ సెషన్స్ సందర్భంగా గంభీర్ తరుచూ శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్‌లతో మాట్లాడినట్లు తెలుస్తోంది. నేరుగా కోహ్లితో గంభీర్ మాట్లాడిన సందర్భం ఒక్కటి కూడా లేదని ఓ జాతీయ మీడియా పేర్కొంది. ఫైనల్ ప్రాక్టీస్ సెషన్‌లో జట్టులోని ఇతర ఆటగాళ్లందరితో మాట్లాడిన గంభీర్.. కోహ్లితో మాత్రం మాట్లాడకపోవడం చర్చనీయాంశమైంది. కోహ్లి కూడా గంభీర్‌తో మాట్లాడే ప్రయత్నం చేయలేదు. దాంతో జట్టులో వాతావరణం అంతా సవ్యంగానే ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో ఐపీఎల్ సందర్భంగా పలుమార్లు ఈ ఇద్దరూ గొడవపడ్డారు. కానీ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రొఫెషనల్ ప్లేయర్లలా కలిసి మెలిసి పనిచేశారు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ.. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు ముందు ఈ ఇద్దరూ మాట్లాడుకోవడం లేదనే వార్తలు అభిమానులను గందరగోళానికి గురి చేస్తున్నాయి. ఇప్పటికే టీ20ల్లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా.. కనీసం వన్డేల్లోనైనా గెలవాలని భావిస్తుంది. ఈ క్రమంలో కోహ్లి, గంభీర్ మధ్య విభేదాలు మ్యాచ్‌ల ఫలితాలపై ఏ మేర ప్రభావం చూపుతాయోననే ఆందోళన అభిమానుల్లో నెలకొంది.

## కెప్టెన్సీలో ధోని రికార్డును సమం చేసిన శ్రేయస్ అయ్యర్



టి20 ప్రపంచకప్ 2026 నెగ్గిన తర్వాత నుంచి భారత జట్టుకు దరిద్రం పట్టుకున్నట్లు ఉంది. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో జరిగిన టి20 సిరీస్‌ల్లో భారత జట్టు ఘోర పరభవాన్ని మూటగట్టుకుంది. మొత్తం 7 మ్యాచ్‌లు జరిగితే.. ఆరింటిలో ఓడింది. మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. ఈ రెండు పర్యటనల్లో భారత జట్టు ఏ మాత్రం ఫైటింగ్ చేయలేకపోయింది. చివరికి ఐర్లాండ్ చేతిలో కూడా ఘోరంగా ఓడింది. తొలిసారి ఐర్లాండ్ చేతిలో సిరీస్‌ను కోల్పోయింది. టి20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత భారత జట్టులో మార్పులు జరిగాయి. సూర్యకుమార్ యాదవ్‌పై వేటు పడింది. ఫలితంగా శ్రేయస్ అయ్యర్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పజెప్పారు. ఈ క్రమంలో శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా ధోని రికార్డును సమం చేశాడు. భారత కెప్టెన్‌గా ఒక్క మ్యాచ్ గెలవని శ్రేయస్ అయ్యర్.. ధోని రికార్డును సమం చేయడం ఏంటంటూ మీరు ఆశ్చర్యపోవచ్చు. అయితే అది నిజం. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో భారత జట్టు 7 టి20లను ఆడింది. ఇందులో ఒక మ్యాచ్ రద్దు కాగా.. మిగిలిన 6 మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయ్యాయి. అయితే ఈ 7 మ్యాచ్‌ల్లోనూ టాస్ శ్రేయస్ అయ్యరే గెలిచాడు. వరుసగా 7 టాస్‌లు గెలిచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. గతంలో భారత జట్టు వం-సగా టాస్‌లను ఓడిపోయింది. గతేడాది జరిగిన ఆసియా కప్‌లో అయితే సూర్యకుమార్ యాదవ్ టాస్ గెలవడం కోసం లెఫ్టాండ్ తో కూడా స్పిన్ చేశాడు. కానీ, ఓడాడు. అయితే శ్రేయస్ అయ్యర్ మాత్రం కెప్టెన్‌గా 7 టాస్‌ల్లోనూ గెలిచాడు. గతంలో మహేంద్ర సింగ్ ధోని వరుసగా 7 సార్లు టాస్ నెగ్గాడు. ఆ తర్వాత మరో భారత కెప్టెన్ ఇలా చేయలేకపోయాడు. తాజాగా శ్రేయస్ అయ్యర్ ఈ ఘనతను అందుకున్నాడు. అయితే భారత కెప్టెన్‌గా ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్‌లో కూడా విజయం సాధించలేకపోయాడు. టి20 సిరీస్‌లో ఘోర ఓటమి తర్వాత భారత జట్టు వన్డే సిరీస్‌కు సిద్ధమైంది. మంగళవారం నుంచి ఆరంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఇంగ్లండ్‌ను ఎదుర్కోనుంది. అయితే ఈ సిరీస్ కోసం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, జస్ ప్రీత్ బుమ్రా, శుభ్‌మన్ గిల్‌లు భారత జట్టులోకి రానున్నారు. వచ్చే ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్ కోసం ఈ సిరీస్‌తో సన్నాహకాలు ఆరంభం కానున్నాయి. రోహిత్ శర్మ, కోహ్లీలు ఎంట్రీ ఇవ్వడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొని ఉంది. ఈ మూడు వన్డేల్లో భారత్ గెలుస్తుందో.. లేదంటే టి20 సిరీస్ ప్రదర్శననే కొనసాగిస్తుందో చూడాలి.

## ఇంగ్లాండ్ నయా ఓపెనర్ గా జాకబ్ బెథెల్ ప్రమోషన్..

ఇండియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగబోయే త్రీ-మ్యాచ్ వన్డే సిరీస్ కోసం క్రేజీ సమరానికి టైమ్ ఫిక్స్ అయింది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా మంగళవారం జరగబోయే ఫస్ట్ వన్డే మ్యాచ్ కోసం హోస్ట్ టీమ్ ఇంగ్లాండ్ తమ స్ట్రాంగ్ ప్లేయింగ్ ఎలెవన్ ను అఫీషియల్ గా అనౌన్స్ చేసింది. ఈ మ్యాచ్ లో యంగ్ అండ్ డైనమిక్ ఆల్‌రౌండర్ జాకబ్ బెథెల్, సీనియర్ బ్యాటర్ బెన్ డకెట్‌తో కలిసి ఓపెనర్ గా బరిలోకి దిగబోతున్నట్లు మేనేజ్‌మెంట్ కన్ఫర్మ్ చేసింది. ఈ మ్యాచ్ ఇంగ్లాండ్ స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ జోస్ బట్లర్ కెరీర్ లో ఒక మైండ్ బ్లాకింగ్ పర్సనల్ మైల్‌స్టోన్ గా నిలవబోతోంది. బట్లర్ తన ఇంటర్నేషనల్ కెరీర్ లో 200వ వన్డే మ్యాచ్ ఆడబోతున్నాడు. ఇంగ్లాండ్ వైట్ బాల్ సెటప్ లో మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ అయిన జోస్ బట్లర్, ఫిబ్రవరి 21, 2012 న దుబాయ్ వేదికగా పాకిస్తాన్‌పై తన ఫస్ట్ వన్డే డెబ్యూ ఇచ్చాడు. అప్పటి నుంచి ప్రెజెంట్ వరకు వన్డే ఫార్మాట్ లో 39.11 యావరేజ్ తో ఏకంగా 5,515 రన్స్ స్కోర్ చేశాడు. ఇందులో 11 సెంచరీలు, 29 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ 200వ మైలురాయిని అందుకోబోతున్న బట్లర్, ఈ హిస్టారికల్ మ్యాచ్ లో ఇండియాపై ఒక సంచలన ఇన్నింగ్స్ ఆడి తన మార్క్ చూపించాలని ఫుల్ జోష్ తో ఉన్నాడు. ఇప్పటివరకు 21 వన్డే మ్యాచులు ఆడిన జాకబ్ బెథెల్ కు టాప్ ఆర్డర్ లో ప్రమోషన్ ఇవ్వడం ద్వారా బెన్ డకెట్‌కు ఒక పర్మనెంట్ ఓపెనింగ్ పార్ట్‌నర్ ను సెట్ చేయాలని ఇంగ్లాండ్ భావిస్తోంది. రీసెంట్ టైమ్స్ లో డకెట్‌తో కలిసి ఓపెనింగ్ చేసిన ఫిఫ్త్ (ఐదో) పార్ట్‌నర్ గా బెథెల్ రికార్డుల్లోకి ఎక్కనున్నాడు. అంతకుముందు ఫిల్ సాల్ట్, జేమీ స్మిత్, జాక్ క్రాలీ, రెహాన్ అహ్మద్ లు ఓపెనర్లుగా ట్రై చేసినా సక్సెస్ కాలేదు. హ్యారీ బ్రూక్ లీడర్‌షిప్ లోని ఇంగ్లాండ్ టీమ్, ఇండియా సాలిడ్ బ్యాటింగ్ లైన్ అప్ ను కట్టడి చేయడానికి కాంబినేషన్ ను రంగంలోకి దించింది.







# రెండో వన్డేలో విండీస్‌ను ఓడించిన న్యూజిలాండ్

రెండో మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై ఐదు వికెట్ల తేడాతో గెలిచిన న్యూజిలాండ్ ఐదు వన్డేల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. కివీస్ ఎడమచేతి వాటం స్పిన్నర్ జేడెన్ లెనాక్స్ అద్భుత ప్రదర్శనతో వెస్టిండీస్ కుప్పకూలింది. లెనాక్స్ 19 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. దీంతో కరేబియన్ జట్టు 138 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం న్యూజిలాండ్ 104 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. వెస్టిండీస్‌లోని గయానా వేదికగా జరిగిన మ్యాచ్‌లో తొలుత వెస్టిండీస్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు రాణించడంతో విండీస్ ఓ దశలో 10.3 ఓవర్లకు 63/0తో నిలిచింది. ఇక్కడే అసలు కథ మొదలైంది. లెనాక్స్ అద్భుతమైన బౌలింగ్‌తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. 8 ఓవర్లలో 19 రన్స్ ఇచ్చి.. 5 వికెట్లు తీశాడు. దీంతో ఆతిథ్య జట్టు కేవలం 75 పరుగుల వ్యవధిలో 10 వికెట్లు కోల్పోయి 138 పరుగులకే ఆలౌట్ అయింది. వెస్టిండీస్ బ్యాటర్లలో జాన్ క్యాంప్‌బెల్ 43 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. వెస్టిండీస్ కేవలం 10 ఓవర్లలోనే తమ చివరి 5 వికెట్లు కోల్పోయింది. 31 ఏళ్ల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన లెనాక్స్.. తన ఏడో వన్డేలో కెరీర్‌లో తొలిసారిగా ఐదు వికెట్ల ప్రదర్శనను నమోదు చేశాడు. ఎనిమిది ఓవర్లలో 19 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. దీంతో వన్డే క్రికెట్‌లో న్యూజిలాండ్ స్పిన్నర్లలో మూడో అత్యుత్తమ బెస్ట్ నమోదు చేశాడు. ఎక్కువగా టర్న్ అవుతున్న పిచ్‌పై న్యూజిలాండ్ బ్యాటర్లు కూడా ఇబ్బంది పడ్డారు. 96 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది కివీస్. ఈ సమయంలో టామ్ లాథమ్ 37 రన్స్‌తో అజేయంగా నిలిచి జట్టును గెలిపించాడు. మైకెల్ బ్రేస్ వెల్ (24) కూడా రాణించడంతో న్యూజిలాండ్.. 32.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి.. ఛేజ్ పూర్తి చేసింది. వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లలో న్యూజిలాండ్‌కు ఇది 400వ విజయం కావడం గమనార్హం. ఐదు మ్యాచులో సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో వెస్టిండీస్ ఏడు వికెట్ల తేడాతో గెలుపొందగా, న్యూజిలాండ్ తాజా విజయంతో సిరీస్ 1-1తో సమమైంది. మూడో వన్డే జులై 17న గయానా వేదికగా జరగనుంది. గయానా వేదికగా జరిగిన రెండో వన్డేలో వెస్టిండీస్‌పై న్యూజిలాండ్ ఐదు వికెట్ల తేడాతో గెలుపొందింది. కివీస్ స్పిన్నర్ ఐదు వికెట్లతో చెలరేగడంతో ఈ మ్యాచ్ గురించి తెలుసుకోవడానికి భారత క్రికెట్ అభిమానులు ఆసక్తి కనబర్చారు. దీంతో కీవర్డ్ 2 లక్షలకుపైగా సెర్చ్ వాల్యూమ్‌తో గూగుల్ ట్రెండ్స్‌లో టాప్‌లో నిలిచింది.




# వన్డేలను 40 ఓవర్లకు కుదిస్తే ఒప్పుకునేది లేదు

### ఇండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్

టి20 ల హవా, రకరకాల ఫ్రాంచైజీ లీగుల ఎఫెక్ట్ వల్ల వన్డే క్రికెట్ ప్రెజెంట్ తీవ్ర సంక్షోభాన్ని ఫేస్ చేస్తోంది. రీసెంట్ గా ఎడిన్‌బర్గ్‌లో జరిగిన ఐసీసీ యాన్యువల్ కాన్ఫరెన్స్ లో వన్డే మ్యాచులను 50 ఓవర్ల నుంచి 40 ఓవర్లకు కుదించేలా మేజర్ డిస్కషన్స్ జరిగాయి. ఈ హాట్ టాపిక్ పై మంగళవారం ఇంగ్లాండ్‌తో జరగబోయే ఫస్ట్ వన్డే మ్యాచ్ కు ముందు జరిగిన ప్రెస్ మీట్ లో ఇండియా వన్డే, టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చాలా స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యాడు. వన్డేలను 40 ఓవర్లకు మార్చాలనే ఐడియాను గిల్ కంప్లీట్ గా రిజెక్ట్ చేశాడు. వన్డే ఫార్మాట్ ను మళ్లీ ఇంట్రెస్టింగ్ గా మార్చడానికి బైలాటరల్ సిరీస్ ల కంటే పాత రోజుల్లో లాగా ట్రయాంగులర్ లేదా క్వాడ్రాంగులర్ సిరీస్ లను మళ్లీ స్టార్ట్ చేయాలని గిల్ ఒక క్రేజీ ఐడియాను ఐసీసీ ముందుకు తెచ్చాడు. "వన్డేలను 40 ఓవర్లకు తగ్గించాల్సిన అవసరం అస్సలు లేదు. మేము చిన్నప్పుడు ఆస్ట్రేలియా, ఇండియా, శ్రీలంక జట్ల మధ్య జరిగే ట్రయాంగులర్ సిరీస్ లను విపరీతంగా ఎంజాయ్ చేసేవాళ్ళం. రెండు వేర్వేరు బలమైన జట్లతో డిఫరెంట్ వెన్యూస్ లో తలపడటం వల్ల చూసే ఆడియన్స్ కు, ఆడే ప్లేయర్లకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ దొరుకుతుంది" అని 26 ఏళ్ల గిల్ అభిప్రాయపడ్డాడు. తన చిన్నతనం అంతా 50 ఓవర్ల క్రికెట్ తోనే సాగిందని, వరల్డ్ కప్ అనగానే ప్రతీ ఒక్కరికీ గుర్తొచ్చేది 50 ఓవర్ల మెగా ఈవెంట్ మాత్రమేనని చెప్పాడు. క్రికెట్ లో ప్రతీ ఒక్కరూ గెలవాలని కలలు కనే మోస్ట్ ప్రెస్టీజియస్ ట్రోఫీ 50 ఓవర్ల వరల్డ్ కప్పేనని గిల్ ఎమోషనల్ గా గుర్తుచేసుకున్నాడు. ఈ వన్డేల భవిష్యత్తు ముచ్చట్లలోనే 2027 లో సౌతాఫ్రికా వేదికగా జరగబోయే వన్డే వరల్డ్ కప్ ప్లాన్స్ పై గిల్ ఓపెన్ అయ్యాడు. "సౌతాఫ్రికాలో ఉండే వికెట్లు ప్రెజెంట్ ఇంగ్లాండ్ లో మేము ఆడే వికెట్లకు చాలా సిమిలర్ గా ఉంటాయి.



# తదుపరి ప్రాజెక్టులపై నాగచైతన్య దృష్టి

అక్కినేని నాగచైతన్య తదుపరి ప్రాజెక్టులపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు వైరల్ అవుతున్నాయి. అధికారిక ప్రకటన ఏదీ లేకపోయినా, ఆయన కొత్త సినిమాల లైనప్ గురించి ఎంటర్‌టైన్‌మెంట్ పేజీలు, సినీ వర్గాలకు చెందిన సోషల్ మీడియా ఖాతాల్లో వరుస పోస్టులు దర్శనమివ్వ డంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా ఇద్దరు కొత్త దర్శకులతో చైతన్య సినిమాలు చేయబోతున్నారనే ప్రచారం హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం 'వృషకర్మ' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న నాగచైతన్య, ఆ తర్వాత పూర్తిస్థాయి హారర్ థ్రిల్లర్‌లో నటించనున్నట్లు ప్రచారం జరిగింది. మసూద చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సాయి కిరణ్ చెప్పిన కథను చైతన్య ఇప్పటికే విన్నారని, ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ బ్యానర్‌పై ఈ సినిమా రూపొందే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొట్టాయి. కథ నచ్చడంతో కేవలం తుది నిర్ణయం మాత్రమే మిగిలి ఉందని కూడా సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అంతేకాకుండా బెదురులంక దర్శకుడు క్లాక్స్ దర్శకత్వంలోనూ నాగచైతన్య ఓ కొత్త కాన్సెప్ట్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనే వార్తలు కూడా వైరల్ అయ్యాయి. 'వృషకర్మ' షూటింగ్ పూర్తయ్యాక ఈ ఏడాది చివర్లో ఆ సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశముందని పలు కథనాలు పేర్కొన్నాయి. వరుసగా ఇద్దరు కొత్త తరహా దర్శకుల పేర్లు వినిపించడంతో అభిమానులు ఈ ప్రాజెక్టులపై ఆసక్తి చూపడం ప్రారంభించారు. అయితే సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ ప్రచారానికి నాగచైతన్య టీమ్ స్పష్టత ఇచ్చింది. మసూద దర్శకుడు సాయి కిరణ్‌తో సినిమా ఖరారైందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని వెల్లడించింది. ఇప్పటివరకు ఇద్దరి మధ్య స్క్రిప్ట్ చర్చలు గానీ, అధికారిక సమావేశాలు గానీ జరగలేదని స్పష్టం చేసినట్లు సమాచారం. అలాగే క్లాక్స్‌తో సినిమా విషయంలో కూడా ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. కొత్త దర్శకుల నుంచి కథలు వింటున్న మాట నిజమే అయినప్పటికీ, ఏ ప్రాజెక్ట్‌కూ ఇంకా తుది ఆమోదం ఇవ్వలేదని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.




# తుంబాడ్-2 లో ఆలియా భట్

భారతీయ చలనచిత్ర రంగంలో అద్భుతమైన విజువల్స్, అద్భుతమైన కథాంశంతో కల్ట్ క్లాసిక్‌గా నిలిచిన హారర్ థ్రిల్లర్ చిత్రం 'తుంబాడ్'. ఈ సినిమా సీక్వెల్ 'తుంబాడ్ 2' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా, ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించి చిత్ర పరిశ్రమలో ఒక భారీ సంచలన అప్‌డేట్ వెలువడింది. బాలీవుడ్ స్టార్ నటి ఆలియా భట్ అధికారికంగా 'తుంబాడ్ 2' చిత్రబృందంలో

చేరింది. ఈ విషయాన్ని సినిమా హీరో మరియు నిర్మాత సోహుమ్ షా సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడిస్తూ ఆలియాకు ఘన స్వాగతం పలికారు. ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది.. 'తుంబాడ్ 2' లోకి స్వాగతం ఆలియా భట్. ప్రళయం రాబోతోంది' అంటూ సోహుమ్ షా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఆలియాతో దిగిన ఫోటోలను పంచుకున్నారు. ఈ సినిమాలో భాగం కావడంపై ఆలియా భట్ సైతం హర్షం వ్యక్తం చేసింది. తాను మొదటిసారి 'తుంబాడ్' చూసినప్పటి నుంచి ఆ చిత్రం తన మనసులోనే ఉండిపోయిందని, ఇంతటి ప్రత్యేకమైన ప్రపంచంలోకి అడుగుపెట్టడం చాలా సంతోషంగా ఉందని ఆమె పేర్కొంది. సోహుమ్ షా, నవాజుద్దీన్ సిద్ధిఖీ వంటి అద్భుతమైన నటులతో కలిసి పనిచేయడానికి తాను ఎంతగానో ఎదురుచూస్తున్నట్లు తెలిపింది. ఇక 'తుంబాడ్ 2' లో ఆలియా భట్ పాత్ర కేవలం అతిథి పాత్రగా కాకుండా కథను మలుపు తిప్పే కీలకమైన రోల్‌గా ఉండబోతోంది. దాదాపు రూ.100 కోట్ల భారీ బ్జడెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ సీక్వెల్‌కు ఆదేశ్ ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 3, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.






# తండ్రి విజయ్ కోసం సంజయ్ త్యాగం

విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ 'సిగ్మా'తో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విజయ్ సినిమా కోసం సంజయ్ తన సినిమాను వాయిదా వేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'జన నాయగన్' జులై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఏడు నెలల నిరీక్షణ అనంతరం వస్తోన్న ఈ సినిమా కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. దీనికి లైన్ క్లియర్ చేయడం కోసం సంజయ్ తన సినిమాను వాయిదా వేసుకుంటున్నారని సమాచారం.

సందీప్ కిషన్ కథానాయకుడిగా రూపొందిన 'సిగ్మా' చిత్రాన్ని జులై 31న విడుదల చేయాలని మొదట భావించారు. 'జన నాయగన్' జులై చివరి వారంలో వస్తుండటంతో.. ఈ సినిమా విడుదలను ఆగస్టుకు వాయిదా వేసినట్లు సమాచారం. గతంలో సంజయ్ ఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. ఇది తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైన సినిమా అని చెప్పారు. ఆగస్టులో పెద్ద సినిమాలేవీ లేకపోవడంతో అప్పుడు రావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక అప్‌డేట్ రావాల్సి ఉంది. ఇక విజయ్ కుమారుడు సంజయ్‌కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కేవలం దర్శకుడిగానే కాకుండా త్వరలోనే నటుడిగా కూడా వెండితెరకు పరిచయం కానున్నట్లు సమాచారం. ప్రముఖ నిర్మాత జీకేఎమ్ తమిళ్ కుమారన్ తన సొంత బ్యానర్‌పై సంజయ్‌ను హీరోగా పరిచయం చేయనున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. విజయ్ సినిమాల నుంచి వైదొలగిన నేపథ్యంలో ఆయన కుమారుడు వెండితెరకు పరిచయం కానున్నట్లు వార్తలు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# జపాన్‌లో తేలిపోయిన దురంధర్

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ధురంధర్' ప్రపంచవ్యాప్తంగా మంచి విజయాన్ని అందుకున్నప్పటికీ, జపాన్ బాక్సాఫీస్ వద్ద మాత్రం ఆశించిన ఆరంభాన్ని నమోదు చేయలేక పోయింది. ఈ ఫ్రాంచైజీకి ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా భారీ ఆదరణ లభించగా, రెండు భాగాలు కలిపి రూ.3,100 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి రికార్డులు సృష్టించాయి. అయితే జపాన్ మార్కెట్‌లో మాత్రం ఈ సినిమా ప్రారంభ కలెక్షన్లు నిరాశ కలిగించాయి. జూలై 10న జపాన్‌లో సుమారు 80 స్క్రీన్‌లలో గ్రాండ్‌గా విడుదలైన 'ధురందర్'కు విడుదలకు ముందు భారీ స్థాయిలో ప్రచారం నిర్వహించారు. రణవీర్ సింగ్ అభిమానులతో పాటు భారతీయ సినీ ప్రేమికులు కూడా ఈ సినిమాపై మంచి అంచనాలు పెట్టుకున్నారు. కానీ ఆ అంచనాలకు తగ్గట్టుగా ప్రేక్షకాదరణ లభించలేదు. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, విడుదలైన తొలి రోజు మధ్యాహ్నం 2 గంటల వరకు 57 థియేటర్లలో ఈ చిత్రాన్ని కేవలం 449 మంది ప్రేక్షకులు మాత్రమే వీక్షించారు. సాయంత్రం, రాత్రి షోలతో కలిపినా పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించలేదు. మొత్తం తొలి రోజు 80 స్క్రీన్‌లలో కేవలం 900 టికెట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. ఈ కలెక్షన్లతో వారాంతంలో జపాన్ బాక్సాఫీస్ టాప్-25 చిత్రాల జాబితాలో కూడా 'ధురందర్' స్థానం సంపాదించలేకపోయిందని తెలుస్తోంది. ఆసక్తికర విషయం ఏమిటంటే, ఇటీవల జపాన్‌లో విడుదలైన 'పుష్ప 2' కూడా ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ఆ చిత్రం తొలి రోజు 886 టికెట్లు మాత్రమే విక్రయించగా, 'ధురందర్' 900 టికెట్లతో స్వల్పంగా మెరుగైన ఆరంభాన్ని నమోదు చేసింది. అయితే ఈ రెండు చిత్రాలు కూడా అక్కడ భారీ ఓపెనింగ్ సాధించలేకపోవడం విశేషం.





# రావ్ బహద్దూర్ అందరూ చూడాల్సిన మూవీ

## ప్రశంసలు కురిపించిన దర్శకుడు సందీప్ వంగా

ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఇటీవలే విడుదలైన 'రావ్ బహదూర్' చిత్రంపై ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా తన రివ్యూను పంచుకున్నారు. సినిమాను గొప్పగా తీసిన చిత్ర బృందాన్ని అభినందించారు. మనం సినిమాను ఎందుకు అంతగా ప్రేమిస్తామో మరోసారి గుర్తుచేసే అరుదైన చిత్రాల్లో 'రావు బహదూర్' ఒకటి. సినిమా ప్రేమికుడికి నాదొక చిన్న విన్నపం.. మీ జీవితంలోని మూడు గంటల సమయాన్ని 'రావ్ బహదూర్'కు ఇవ్వండి. కచ్చితంగా మీకు నచ్చుతుంది. అన్ని ప్రశంసలు అందుకునేందుకు దీనికి పూర్తి అర్హత ఉంది. వెంకటేశ్ మహా తక్కువ బ్జడెట్‌లో అద్భుతంగా రూపొందించారు. ఎంతో ధైర్యం, తనపై తనకు బలమైన నమ్మకం ఉన్న వాళ్లు మాత్రమే ఇలా తెరకెక్కించగలరు. ఇక సత్యదేవ్ తన నటనతో అదరగొట్టారు. ఇందులో ఎలాంటి అనవసరమైన హడావుడి లేదు, షార్ట్‌కట్‌లు లేవు. కేవలం స్వచ్ఛమైన కథ మాత్రమే కనిపిస్తుంది' అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇలాంటి సినిమాలను కచ్చితంగా సెలబ్రేట్ చేసుకోవాలని అన్నారు.



Printed, Published and Owned by RAVU RAJITHA, Printed at KAKATHIYA PRINTERS, LN Colony, Uppal IDA, Uppal. Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, RNI NO : TELTEL/2024/86684, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com